Pages - 60 - Rs. 10/-

సేవ, ప్రేమ, ధ్యానం, సాక్షాత్కారం

దివ్య జీవన సంఘం


# శివానంద భారతి

దివ్య జీవన ఆధ్యాత్మిక, సాంస్కృతిక మాసపత్రిక

నవంబర్ : 2019 శ్రీ వికారి : కార్తికం

సంపుటి : 18 సంచిక - 01


స్వామి శివానంద


స్వామి చిదానంద


స్వామి దేవానంద


స్వామి సత్యవ్రతానంద



ఝాన్సీలక్ష్మీ బాయి

జయంతి : 19-11-2019

1857 ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం
వీరనారీమణి ఝాన్సీలక్ష్మీబాయి వీరవిహారం
దేశ స్వాతంత్ర్యంకోసం వీరమరణం
గుండె గుండెలో నిలిచిపోయిన
భారతి రూపం


కార్తిక పూర్ణిమ
గురునానక్
జయంతి
నవంబర్ - 12


నవంబర్ - 14
బాలల దినోత్సవం


జగదీశ్ చంద్రబోస్
జయంతి
నవంబర్ - 30


ఏ.పి.డివైన్ లైఫ్ సొసైటి

శ్రీ శివానందాశ్రమం, పద్మారావునగర్, సికింద్రాబాద్, తెలంగాణ రాష్ట్రం

*Spiritual Monthly Magazine :* **SIVANANDA BHARATHI**

స్వామి చిదానంద ఉషోదయ ఉపన్యాసాలు

# (35) గురువు - భక్తి - విశ్వాసం



గురువు గారికి సహస్ర వందనాలు. ప్రజ్ఞానిలయుడైన జ్ఞానికి పరిపూర్ణుడైన పరమాత్మకూ భేదం లేదనే సత్యాన్ని గురువులే చెప్పారు. భగవంతునిపైన ఉన్న భక్తి ఎటువంటిదో గురువు మీద ఉంటే మాయను తరించే మార్గాలు సులభంగా తెలుస్తాయి.

మన సన్నిధిలోనే ఉండి ధ్యాన ప్రార్థనలతో సరియైన మార్గం వైపుగా మనల్ని నడిపిస్తున్న గురుదేవులకు సదాకృతజ్ఞులం.

మానవ జన్మ దుర్లభం, ముముక్షులు కావాలనే ఆకాంక్ష ఉండడం, ముముక్షులూ, వారి సేవా, వారి బోధలు వినే అవకాశం దొరకడం, అంతర్ముఖత్వానికి సాధించడానికి సాధనా సంపత్తి లభించడం కష్టం అన్నారు ఆదిశంకరులు.

భౌతికంగా అనేక పరిస్థితులు చుట్టుకొని ఉన్న ఈ వాతావరణంలో మనకు గురుబోధలు, ఈ మంచి వాతావరణం లభించడం అదృష్టం. పరమాత్మను ఏదో ఒక రోజు ధ్యానించడం కాదు ; అహరహం ధ్యానించాలి. బుద్ధి దైవోన్ముఖం చేసినప్పుడే అనుకొన్నది భగవంతుడే ప్రసాదిస్తాడు.

అరిషడ్వర్గాలూ, అహంకారం మనసాధనకు అడ్డు తగులుతాయి. అవగుణాలతో భగవంతుని దరిచేరలేం ! అందుకే మనల్ని కోరికల్లో పడవేసే శత్రువుల్ని దూరంచేయాలి. శత్రువుల ముందు ఆయుధాలు పారవేసి మోకరిల్లితే మనం ఓడిపోయినట్లే ... అందుకే యుద్ధానికి సర్వదా సంసిద్ధమై ఉండాలి. దొంగల్లాగా అవి జ్ఞానరత్నాల్ని దోచుకోకుండా చూడాలి. మన ఋషులూ గురువులూ అనాది నుండి ఈ శత్రుశిబిరంలో ప్రవేశించ వద్దంటూనే ఉన్నారు. మనం ముముక్షువులం కావాలి ; ఈ శత్రువులేం చేయలేరు.

నీకు భక్తే ఆయుధం ; అపజయం కలుగదు ; ఆటంకాలు నిలువవు. భగవన్నామం, విశ్వాసం ఈ రెండూ ముఖ్యం. ప్రతి క్షణం ఇవే ఆధారం. చెడువైపు ఆకర్షితులం కావద్దు. దృఢదీక్షతో నిలవండి ! గురుదేవుల ఆశీస్సులు పొందండి.

**సంగ్రహానుసరణ : ధర్మవీర**

# శివానంద భారతి

దివ్య జీవన ఆధ్యాత్మిక, సాంస్కృతిక మాసపత్రిక

Sivananda Bharathi
Spiritual Monthly Magazine

Vol. : 18 Edition : 1
సంపుటి: 18 సంచిక: 1
శ్రీ వికారి : కార్తికం
నవంబర్ – 2019
November - 2019


బ్రహ్మలీనులు పరమపూజ్యులు, శ్రీ స్వామి శివానంద, శ్రీ స్వామి చిదానంద, శ్రీ స్వామి దేవానంద ఆశీస్సులతో


వ్యవస్థాపకులు :
బ్రహ్మలీన
**స్వామి సత్యవ్రతానంద**

సంపాదకులు :
**ఆచార్య కసిరెడ్డి**

సహ సంపాదకులు :
**తిప్పరాజు కొండల్‌రావు**

సంపాదక మండలి :
**బొప్పన అరుణాదేవి**
**జి. సుధీర్‌కుమార్**
**డా॥ భేరీ సునీత**
**మరీచిక**


**శివానంద భారతి చందా వివరాలు.**
సంవత్సరం చందా రూ.100/– శాశ్వత చందా రూ. 1100/–. సంవత్సర చందా కన్నా ఎక్కువ పంపరాదు. శాశ్వత చందా, పత్రిక నడచినంత కాలం అని గ్రహించగలరు.

## విషయసూచిక


| | |
|---|---|
| ఆత్మీయ భారతి – శాశ్వత సూక్తులు ... –ఆశ్రమ కార్యవర్గం | 4 |
| సంపాదక భారతి – దివ్యజీవనానికి దివ్యసూక్తులు | 5 |
| హిందూ ధర్మ సమగ్ర స్వరూపం – స్వామి శివానంద | 8 |
| భావ పరిణతి – మానవ జీవితం – స్వామి సర్వవిదానంద | 12 |
| అంతరంగ పరివర్తన – తిప్పరాజు కొండల్‌రావు | 15 |
| పాప పరిహారం – ఆకుల రామయ్య | 20 |
| విజయవంతంగా జీవించాలి – గంధం నారాయణ | 22 |
| స్వాతంత్ర్య వీర ఉయ్యాలవాడ నరసింహారెడ్డి – కె.వి.ఆర్. | 25 |
| గౌరాంగ/చైతన్య మహాప్రభు – శ్రీవత్స | 28 |
| భజన భారతి – శ్రీ కోడం మల్లయ్య | 30 |
| ప్రార్థన భారతి – ఆచార్య కసిరెడ్డి | 31 |
| జీవుడా మేలుకో ! – బ్రహ్మలీన శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామి | 33 |
| మార్గశీర్ష (మార్గళి)...– శ్రీమతి హేమలతా బాలసుబ్రహ్మణ్యం | 35 |
| సిద్ధాంత త్రయం – అప్పరుసు విజయరామరావు | 38 |
| శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రం – ఆచార్య కసిరెడ్డి | 42 |
| గురుదేవులు స్వామి శివానందుల...– డా॥ క్రొవ్విడి సుబ్బారావు | 44 |
| **Self Introduction** - Sri Chidananda | 47 |
| **Atma Jnana** - Sivananda Muthuraman | 51 |
| ప్రకటన భారతి | 55 |
| వార్తా భారతి, విశేష భారతి | 57–58 |



**ఆయా రచయితల అభిప్రాయాలు వారివే. ఆశ్రమ పత్రిక ఆలోచనా మాధ్యమం మాత్రమే.**

ఆత్మీయ భారతి

సేవించు, ప్రేమించు,
ధ్యానించు-సాక్షాత్కారం పొందు

ధర్మం అంటే!

శ్లో॥ ధృతిః, క్షమా, దమో, అస్తేయం - శౌచమింద్రియ నిగ్రహః ।
ధీర్విద్యా సత్యమక్రోధో - దశకం ధర్మలక్షణమ్ ॥ (మనుస్మృతి)

తా॥ ధైర్యం, సహనం, నిగ్రహం, దొంగతనం చేయకుండడం, శుభ్రత, ఇంద్రియాదులకట్టడి, బుద్ధి, విద్యా, సత్యం, అక్రోధం ఈ పది ధర్మ లక్షణాలు.

ధర్మపథం - భారతం

కం॥ ఒరులేయవి యొనరించిన - నరవర ! అప్రియము తన మనంబునకగు, తా
నొరులకు నవి సేయకునికి - పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

తా॥ ఇతరులు ఏది చేసినచో మన మనస్సునకు కష్టము కలుగునో, ఆ పని మనము ఇతరులకు చేయకూడదు. ధర్మమార్గములలో కెల్ల ఇదే గొప్పది. - భారతం

# శాశ్వత సూక్తులు అందించే సందేశాలు

కవులు; ఋషులు, మహాత్ములు, వేదాంతులు, పరిణత జ్ఞానులు, సాధువులు, గురువులు తమ అనుభవాలతో చెప్పిన మాటలన్నీ సూక్తులు (సు+ఉక్తులు=మంచి మాటలు) గానిలుస్తాయి.

- సత్యమే ఈశ్వరుడు : వాల్మీకి
- అహింసయే పరమధర్మం : వ్యాసమహర్షి
- కామార్తుడు రాయీ రప్పతో కూడా ప్రేయసి గురించే చెబుతాడు : కాళిదాసు
- మనిషిలాగా జీవించు : వేదం
- కుండెడు బోధనలకంటె గరిటెడు ఆచరణమేలు : గాంధీజి
- జాతీయ భావన రాజకీయ అభివృద్ధికి తప్పనిసరి : గాంధీజి
- బలమే జీవనం - బలహీనతయే మరణం : స్వామి వివేకానంద
- అపకారికి కూడా ఉపకారం చేయాలి : బుద్దెన
- సాధనమున పనులు సమకూరు ధరలోన : యోగివేమన
- సహనంలేని వ్యక్తి ఎన్నటికీ విజయం పొందలేడు : స్వామి శివానంద
- కీర్తి, అధికారం, ధనవ్యామోహం మొదలైనవన్నీ వదలడమే వైరాగ్యం : స్వామి చిదానంద

ఇలా ఇలా ఎన్నో ఎన్నెన్నో ! ఈ సూక్తులు అందించే సందేశాలను మన జీవితాలకు అన్వయించుకొందాం ! జీవితంలో సాఫల్యాన్ని పొందే ప్రయత్నం చేద్దాం.

ధన్యవాదాలతో . . .

శ్రీ శివానందాశ్రమం
పద్మారావునగర్, సికింద్రాబాద్
01-11-2019

భవదీయ
ఆశ్రమ కార్యవర్గం
శివానంద భారతి, సంపాదక మండలి

# దివ్యజీవనానికి దివ్యసూక్తులు

మనిషి మాధవుడే ; నరుడు నారాయణుడే ; జీవుడు దేవుడే. **సోఽహమ్, అహం బ్రహ్మాస్మి, అయమాత్మా బ్రహ్మ, ప్రజ్ఞానం బ్రహ్మ,** తత్త్వమసి (ఆయననేనే, నేనే బ్రహ్మను, నా ఆత్మే బ్రహ్మ, ప్రజ్ఞానమే పరబ్రహ్మ, అది – నీవు – నేనే).

ఈ తత్త్వం, ఈ దర్శనం ఈ దేశానిది. వేదోపనిషత్తుల ద్వారా మన ఋషులు మనకందించిన అక్షర సత్యాలు.

మరి మనిషి మాధవుడు కాకుండా పశుత్వం వైపు వెళ్లడంవల్ల హింస, క్రూరత్వం, చౌర్యం, అసత్యం, దోపిడి, అత్యాచారం, అణచివేత తదితర దుర్మార్గాల్లో పడ్డాడు. ఇలా పడడాన్నే మాయ అంటారు జగద్గురువులు ఆదిశంకరులు.

ఈ మాయకు కారణాలు మనిషిలోని కోరికలు ; మనస్సు ప్రేరణ, కోరికలు తీరడానికి అక్రమాలు చేయడం. కీర్తికాంక్ష, అధికార కాంక్ష, ధనకాంక్ష, ఒకరిని అణచివేయాలనే కాంక్ష, అక్రమ సుఖకాంక్ష ... ఇవన్నీ మనిషిని మాయలో పడవేస్తాయి. మాయ ఆక్రమిస్తేనే ఈ దుర్గుణాలు వస్తాయి. రెండు విధాలా జరుగవచ్చు.

ఇప్పుడీ మాయను జయించాలి ఒకటి. అసలు మాయలో పడకుండా మొదటి నుండే సుశిక్షితులు కావడం రెండవది.

పాపభీతి, దైవభక్తిని పెంచితే మనిషి మాయలో పడడనీ, చిన్నప్పటి నుండే ఈ భావాలు నాటాలనీ, పూజలూ–పునస్కారాలు చేయించాలనీ, భగవద్గీతాది గ్రంథాల్లోని దైవాసుర గుణాలు తెలియ జేయాలనీ, దేవుని అవతార కథల పరమార్థాల్ని తెలియజేయాలనీ, భక్తి, జ్ఞాన, తత్త్వ, వైరాగ్య విషయాలు వినేట్లు చేయాలనీ, కొన్ని శ్లోకాలు, పద్యాలు వల్లె వేయించాలనీ, సత్సంగాలలో పాల్గొనేట్లు చేయాలనీ ... పెద్దలు చెబుతుంటారు. ఈ విషయంలో స్వామి శివానంద సరస్వతీ మహారాజ్ వ్యక్తి ప్రవర్తన గురించి వివరిస్తూ ఏమన్నారో చూడండి !

**అహింస ఎదుట హింస వలె, సత్యం ఎదుట అసత్యం శాంతించాలి**

**సత్యాన్ని పలకండి ; మీ నడవడి పవిత్రముగానూ, ధర్మబద్ధంగానూ ఉంచుకోండి! మీ వలెనే మీ పొరుగు వారిని ప్రేమించండి ! నీకు ఉన్న దానిని ఇతరులతో పంచుకోండి ! ఇతరుల భావాలను ఎన్నడును గాయపరచకండి ! అందరి పట్ల దయతో ఉండండి ! మీలో కలిగే భావోద్రేకాలను అదుపులో ఉంచుకోండి !** (ఆధ్యాత్మిక వ్యాస ప్రవంతి–2, పుట–4).

ఈ విషయాలపై ఒక్కసారి ఆలోచిద్దాం ! సత్యమే దైవం, పవిత్రంగా ధర్మబద్ధంగా ఉండడంవల్ల వ్యక్తిలో పాశవిక భావాలు నాటుకోవు. అంతేగాక తానొకరిని అణచివేయాలని, కొందరిని బానిసలుగా మార్చుకొని సేవ చేయించుకోవాలని అనుకోడు. తానూ ఇతరులు అందరూ సమానులనుకొంటారనే ఉద్దేశంతో స్వామి శివానందులు పై విధంగా అన్నారు. అంతేగాక మతం విషయంలో వ్యక్తిగా ఎలా ఉండాలో వివిరిస్తూ స్వామిజీ ఇలా బోధించారు.

**మత సహనమును గురించి, మతాల ఏకత్వాన్ని గురించి, మాట్లాడడం సులభమే. అయితే సార్వజనీనమైన ఏకమత దృక్కోణాన్ని అలవరచుకోవడం చాలా కష్టం. అందువల్ల ప్రతి ఒక్కరు తమ మనస్సులో దోబూచులాడుతున్న దుర్లక్షణాలను తొలగించుకోవాలి. అసూయ ద్వేషం, అయిష్టత, అహంకారం అనేవి అడ్డుగోడలుగా ఉంటాయి. ఈ ఆటంకాలను అధిగమించినప్పుడే విశ్వచైతన్యం పెంపొందుతుంది** (ఆధ్యాత్మిక ప్రవంతి–2, పుట–5).

స్వామీజీ దృష్టిలో ఈ విశ్వ చైతన్యమే దివ్య చైతన్యం. ఈ దివ్య చైతన్యమే దివ్యజీవనం. ఈ దివ్యజీవనం నిమిత్తమే స్వామీజీ దివ్యజీవన సంఘాన్ని (డివైన్ లైఫ్ సొసైటి) స్థాపించారు. ఆ దివ్యజీవనానికి వారిచ్చిన నిర్వచనం ఇలా ఉంది.

**సేవించు, ప్రేమించు, అర్పించు, పవిత్రించు, ధ్యానించు, సాక్షాత్కారం పొందు. మంచిగా ఉండు – మంచినే చేయ్. దయతో ఉండు ; దయ చూపించు. అహింసను పాటించు, సత్యాన్ని పవిత్రతను అనుసరించు. ఇదే యోగాకు – వేదాంతానికి పునాది. రాజీ పడడం, సహనంతో ఉండడం అలవరచుకో ! అవమానాన్ని భరించు ; మానసిక, శారీరక గాయాలను కూడా లెక్కచేయకు. అందరికీ సేవ చెయ్. అందరినీ ప్రేమించు ; అందరినీ ఆలింగనం చేసుకో. ఇదే ఏకాత్మతకు మూలాధారం ; ఇదే దివ్యజీవనం.**

పెద్దల సుద్దులు పెరుగన్నం ముద్దలు అని చెప్పుకోవడం మామూలు విషయమే. కాని స్వామి శివానందులు అందించిన అన్ని విషయాలు ప్రపంచాన్నే దివ్యంగా మారుస్తాయి.

**నీ ఆలోచనలే నువ్వు – గాంధీజి**

అందుకే ఏ కారణంగా మనిషి మాయలో పడిపోతున్నాడో, అలా పడిపోక ఉండడానికి తనను తాను నిగ్రహించు (కంట్రోల్) కోవాలి. దీనినే స్వామి వివేకానందులు ఆత్మనిగ్రహం (సెల్ఫ్‌కంట్రోల్) అంటారు. అంతేగాక స్వామిజీ ఆత్మవిశ్వాసం (సెల్ఫ్‌కాన్ఫిడెన్సు) ఆత్మాభిమానం (సెల్ఫ్‌రిలయెన్సు) ఆత్మ సమర్పణం, అంకితభావం (సెల్ఫ్‌డెడికేషన్), ఆత్మ త్యాగము (సెల్ఫ్ శాక్రిఫైజేషన్) తదితర దివ్యగుణశీలాలను అలవరచుకోవాలంటారు.

ఒక విద్యార్థి, ఒకరైతు, ఒక వ్యాపారి, ఒక ఉద్యోగి, ఒక నేత, ఒక భటుడు, ఒక శాస్త్రవేత్త, ఒక శ్రామికుడు, ఒక పారిశ్రామికవేత్త ... ఇలా ఎవరైనా ఈ గుణశీలాలపై దృష్టి సారించాలి. జీవితంలో ఆచరించాలి.

**- ఆచార్య కసిరెడ్డి**

**98669 56250**

# నిజమైన ధర్మం

హృదయానికి సంబంధించిన ధర్మమే నిజమైనధర్మం. పవిత్ర హృదయం. సత్యం, ప్రేమ – ఇవే నిజమైన ధర్మానికి మూలాధారాలు. ప్రతి వ్యక్తి తనలోని అల్పగుణాలపై విజయం సాధించడం, మనస్సును నియంత్రించడం సద్గుణాలను అలవర్చుకోవడం, నిస్వార్థ మానవసేవ, పరస్పర సహాయ సహకారాలు – ఇవే నిజమైన ధర్మానికి మూల సిద్ధాంతాలు.

ప్రతివ్యక్తి తన జీవితానికి ఒక లక్ష్యం ఏర్పర్చుకొని ఆ లక్ష్యసాధనకై ఒక ధర్మాన్ని ఎన్నుకొని, దాని ఉపదేశాలను పాటించి, అహాన్ని నిర్మూలించి, న్యూనతా భావాన్ని త్యజించి, దేహాన్ని, ఇంద్రియాలను నియంత్రించి ధర్మ మార్గంలో పయనించినప్పుడే ఆధ్యాత్మిక ప్రగతి సాధ్యం. ఇదే పరమశాంతికి, అనంతమైన ఆనందానికి మార్గం.

– స్వామి శివానంద

**నీ అనుమతి లేకుండా నిన్నెవరూ బాధపెట్టలేరు**

# హిందూ ధర్మ సమగ్ర స్వరూపం
# (ALL ABOUT HINDUISM)

## తొమ్మిదో అధ్యాయం

## హిందూధర్మ పరమాత్మ జ్ఞానం

*(గత సంచిక తరువాయి)*

**- శ్రీ స్వామి శివానంద**

### మధ్వలు

మధ్వలు కూడా వైష్ణవులే. వీరిని బ్రహ్మ సాంప్రదీయులు అని కూడా పిలుస్తారు. వీరి ఆద్యుడు, స్థాపకుడు శ్రీమధ్వాచార్య. వీరిని ఆనందతీర్థ అనీ, పూర్ణప్రజ్ఞ అని కూడా పిలుస్తారు. వీరు 1200 సంవత్సరంలో జన్మించారు. శ్రీ శంకరాచార్యుల వారి అద్వైత సిద్ధాంతానికి పూర్తి వ్యతిరేకులు. వీరిని వాయుదేవుడి అవతారంగా భావిస్తారు. వీరు ఉడిపిలో శ్రీకృష్ణభగవానుడి విగ్రహప్రతిష్ఠ చేశారు.

మధ్వశాఖ గురువులు బ్రాహ్మణులు, సన్యాసులు, వీరు తమ వక్షస్థలంపై, భుజాలపై శ్రీమహావిష్ణువు ముద్రలు వేసుకుంటారు. ఎర్రగా కాలిన ఇనుపమూర్తితో ఈ ముద్రలు వేస్తారు. వీరు నుదిటిపై నాసిక వద్ద కలిసేలా గోపిచందనంతో రెండు నామాలు ధరిస్తారు. శ్రీకృష్ణుడికి సమర్పించిన సుగంధద్రవ్యంతో తయారైన నల్లటి పదార్థంతో ఒక నామం ధరిస్తారు. దాని చివర పసుపుతో దిద్దిన గుండ్రటితిలకం వుంటుంది. కర్ణాటక ప్రాంతంలో ఎక్కువగా వుండే మధ్వలు వ్యాసకూటం, దాసకూటం అని రెండువర్గాలుగా వున్నారు.

సత్యసంధత, వేదాధ్యయనం, దాతృత్వం, కరుణ, విశ్వాసం, రాగ ద్వేషాల నుంచి స్వేచ్ఛే మధ్వసాంప్రదాయం వారి నైతికనియమాలు. పసిపిల్లలకు భగవంతుడి నామాలతో నామకరణం చేస్తారు. భగవంతుడి చిహ్నాలను శరీరంపై ముద్రలుగా వేస్తారు. మనసా, వాచా, కర్మణా ధర్మాన్ని పాటిస్తారు.

**ఈ ప్రపంచంలో నీవు చూడాలనుకుంటున్న మార్పు మొదట నీతోనే మొదలవ్వాలి**

## రాధా వల్లభులు

రాధావల్లభులు శ్రీకృష్ణుణ్ణి రాధా వల్లభుడిగా, రాధకు ప్రియుడిగా, భగవంతుడిగా ఆరాధిస్తారు. హరివంశుడు ఈ శాఖ సంస్థాపకుడు. వీరి పవిత్రగ్రంథమైన "సేవా సఖివాణి", ఈ శాఖ భావాల గురించి, వారి సంస్కృతిసంప్రదాయాల గురించి వివరంగా తెలియజేస్తుంది. చరణదాసీలు, దాదుపాంథులు, హరిచందులు, కబీర్ పాంథులు, ఖాకీలు, మలుక్‌దాసీలు, మీరాబాయ్‌లు, మాధవిలు, రాయిదాసీలు, సేనాయిలు సఖి భావులు, పద్మపాంథులు వీరంతా వైష్ణవశాఖవారే.

## శైవ్యులు

వీరు దక్షిణభారతదేశంలో స్మార్త బ్రాహ్మణులు. తమిళనాడులో వీరిని అయ్యర్‌లుగా వ్యవహరిస్తారు. వీరు స్మార్తులు. వీరు నుదిటిపై మూడు విభూతి రేఖలను అడ్డంగా ధరిస్తారు. వీరు భగవాన్ శివుణ్ణి ఆరాధిస్తారు. వీరిలోని వివిధ శాఖలు:-

**1) వడమాలు:-** వడ దేశ వడమ, చోళ దేశ వడమ, ఇంజి వడమ

**2) బృహత్ చరణం:-** మజైనట్టు బృహత్ చరణం, పళమనేరి బృహత్ చరణం, మిలఘు బృహత్ చరణం  కంద్రమనిక్క బృహత్ చరణం.

**3) వతి మారులు 4) అష్ఠ సహస్ర 5) చోళియాలు లేదా త్రిచెండూర్ నివాసులైన పడిమార్లు, 6) గురుక్కల్.**

దేవాలయాలలో పూజాకార్యక్రమాలు నిర్వహించే ఈ ఉపశాఖను వడమాలుగా గుర్తించరు. మద్రాసురాష్ట్రం దక్షిణభాగంలో నివసించే వీరిని పట్టార్ అంటారు. వీరు అర్చకుల కన్నా వేరు. అర్చకులు పైన తెలిపిన ఉపశాఖలకు చెందిన వాళ్ళు, ఇతర ఉపశాఖల వారితో వివాహం జరుపుతారు కాని గురుక్కల్ లేదా పట్టర్ ఉపశాఖతో మాత్రం కాదు. గురుక్కల్‌ను శైవులు మాత్రమే వాడితే, పట్టర్, అర్చకులను వైష్ణవులు కూడా వాడుతారు.

## మలబార్ శైవబ్రాహ్మణులు

1) నంబూద్రి 2) మూసై 3) ఎంబ్రాంతిరి.

## బెంగాల్ శైవబ్రాహ్మణులు

1) చక్రవర్తి, 2) చుందర్, 3) రాయ్, 4) గంగూలి, 5) చౌధరి, 6) బిస్వాస్, 7) మజుందార్, 8) బాగ్చీ, 9) భట్టాచార్యజీ.

దయార్ద్రత లేని న్యాయం షైలాక్ న్యాయం

## కర్ణాటక శైవబ్రాహ్మణులు

1) స్మార్త 2) హవిగ 3) కోట 4) శివాలి 5) తంత్రి 6) కర్ది 7) పాద్య.

## తెలుగు స్మార్తులు

1) మురికి నాడు, 2) వెలనాడు, 3) కరణ కమ్మలు, 4) పూదూరు ద్రావిడులు, 5) తెలగాణ్యులు, 6) కోనసీమ ద్రావిడులు 7) ఆరువేలనియోగులు.

## లింగాయతులు

వీరిని వీరశైవులు అంటారు. వీరు మైసూర్, కర్ణాటక ప్రాంతాల్లో వుంటారు. వీరు చిన్న వెండిడబ్బాలో లింగాన్నిఅమర్చి మెడలో ధరిస్తారు.

## ఇతర శైవశాఖలు

ఆకాశముఖులు, గుడారులు, జంగాలు, కరలింగులు, నఖులు, రుఖారులు, సుఖారులు, ఉర్ధ్వబాహువులు, ఉక్కారులు – వీరంతా శైవశాఖీయులే

## శాక్తేయులు

విశ్వమాత అయిన దేవిని ఆరాధించేవారు శాక్తేయులు. దాక్షిణులు, వాములు, కంచెలీయులు, కరారీలు – ఇవి శాక్తేయంలోని శాఖలు.

## ఇతర ఆరాధకులు

సూర్యోపాసకులు సౌరులు, గణేశోపాసకులు గాణాపత్యులు. స్కందుణ్ణి పూజించేవారు కౌమారులు.

దక్షిణభారతదేశంలోని బ్రాహ్మణేతరులు – నాయుడు, కమ్మనాయుడు, చెట్టి, ముదలియార్, గౌండర్, పిళ్ళై, నాయర్, నాయనార్, రెడ్డి.

నానక్‌షాహిలోని ఏడు వర్గాలు, (ఉదాసీలు, గంజ్ బక్షిలు, రాంరాయిలు, సూత్రషాహిలు, గోవింద సింహిలు, నిర్మలురు, నాగులు) బాబలాలీలు, ప్రాణనాథులు, సాధువులు, సత్నామీలు, శివనారాయణీలు మొదలైన వారు ఇతరశాఖలవారు.

**ప్రజాస్వామ్యం మొత్తంగా అవలోకిస్తే అది నైతిక సూత్రాల మీద ఆధారపడుతుంది**

## ఆర్య సమాజీయులు - బ్రహ్మ సమాజీయులు

ఆర్యసమాజ్ సంస్థాపకులు స్వామి దయానంద సరస్వతి కథియావార్‌లో 1824 వ సంవత్సరంలో జన్మించారు. ధార్మిక నేపథ్యంగల సాంఘిక సంస్థ ఆర్యసమాజ్. దీని ఆధ్వర్యంలో గురుకులాలు, విద్యాలయాలు, పాఠశాలలు వున్నాయి. ఆర్యసమాజం మతప్రచార శాఖ "శుద్ధిసభ".

బ్రహ్మసమాజాన్ని పందొమ్మిదవ శతాబ్దం ఆరంభంలో రాజారామ్‌మోహన్‌రాయ్ స్థాపించారు. బ్రహ్మసమాజీయులు విగ్రహారాధన చేయరు. కేశవ్ చంద్రసేన్ 1860 సంవత్సరంలో కొన్ని మార్పులు చేశారు. బ్రహ్మసమాజంలో రెండువర్గాలున్నాయి. రాజారామ్‌మోహన్‌రాయ్ సిద్ధాంతాలను పాటించేది బ్రహ్మ సమాజ్, కేశవ్ చంద్రసేన్‌ని అనుసరించే ఆధునికసాధారణబ్రహ్మసమాజ్. ఈ సమాజానికి బెంగాల్ ప్రాంతంలో చాలామంది అనుయాయులున్నారు.

## సాధువులు, సన్యాసులు

దివ్యజ్ఞానానికి, బుద్ధికి నిలయాలై, భూత, భవిష్యత్, వర్తమాన కాలాలలో సమస్త ప్రపంచానికి దిశానిర్దేశం చేసే ప్రాచీన ఋషులకు, ద్రష్టలకు, మహాత్ములకు, పరమహంస సన్యాసులకు, సాధువులకు సాష్టాంగప్రణామాలు.

ప్రతిమతంలో ధ్యాననిమగ్నులై ఏకాంతజీవనం గడిపే ఎందరో యతులు వుంటారు. బౌద్ధమతంలో భిక్షులు, మహాహ్మదీయమతంలో ఫకీర్లు, సూఫీమతంలో సూఫీఫకీర్లు, క్రైస్తవమతంలో ఫాదర్స్, రెవరెండ్స్ వున్నారు. దివ్యధ్యానంలో త్యాగ జీవనం గడిపే ఈ తాపసులను, సన్యాసులను తొలగిస్తే మతం ఔన్నత్యం నశించి పోతుంది. ఇలాంటి ధార్మికవ్యక్తులే ప్రపంచంలోని మతాలను పోషిస్తారు, రక్షిస్తారు. గృహస్థులు, మామూలు ప్రజలు కష్ట, నష్టాలను ఎదురుకున్నప్పుడు వీరే దుఃఖోపశమనం కలిగిస్తారు. వీరు దివ్యజ్ఞానానికి, దివ్యశాంతికి దూతలు, ఆత్మజ్ఞానానికి, ఆత్మశాంతికి సూచకులు. ఆధ్యాత్మికశాస్త్రాన్ని, ఉపనిషత్తుల నిగూఢార్థాలను ప్రచారం చేసే మహాత్ములు. రోగ గ్రస్థులకు, వ్యాధిసోకిన వారికి ప్రశాంతతను చేకూర్చే నిస్వార్థ సేవకులు. వేదాంత జ్ఞానం, 'తత్వమసి' అనే మహావాక్యం ప్రాశస్త్యాన్ని వివరిస్తూ నిరాశతో వున్న వారికి ఆశను, దుఃంలో వున్నవారికి సుఖాన్ని, బలహీనులకు శక్తిని, ధైర్య హీనులకు ధైర్యాన్నికలిగించే జ్ఞానులు. *(సశేషం)*

**కళ్లు పోయినవాడు అంధుడు కాడు. తప్పులను కప్పిపుచ్చుకునే వాడే అంధుడు**

# భావ పరిణతి

## కర్మపరంగా యోగము

మూలం : స్వామి దయానంద సరస్వతి సేకరణ : స్వామి సర్వవిదానంద

*(గత సంచిక తరువాయి)*

### నీ కర్మల ద్వారా ఈశ్వరునారాధించు

ధర్మము మన అంతరాంతరాళలోకి జొచ్చుకుపోయింది. నీవు రామాయాణాన్ని చదివినా, విన్నా, సోదరుడంటే ఎలా ఉండాలి. తండ్రి, భర్త, భార్య మొదలగు వారెలా ఉండాలన్నది కూడా రామాయణం మనముందుంచుతుంది. కనుక ధర్మాన్ని భగవానుని కంటె, భిన్నంగా చూడం. ధర్మము ద్వారా భగవానుని చేరతామని కూడా మనం చెప్పం. ధర్మమే భగవానుడు. కనుక మనం ధర్మాన్నాచరించి నప్పుడల్లా భగవానునారాధిస్తున్నాం. ఇదీ మానవ జీవితం పట్ల, ప్రపంచం పట్ల ఉన్న వైదిక దృష్టి. ఈ క్రింద నుదహరించిన శ్లోకంలో భగవద్గీత ఈ దృష్టిని చక్కగా వ్యక్తపరుస్తుంది.

**“యతః ప్రవృత్తి ర్భూతానాం యేన సర్వమిదం తతమ్**
**స్వకర్మణా తమ భ్యర్చ్య సిద్ధిం విందతి మానవః॥ (భ.గీ. 18-46)**

నియతి కనుగుణంగా స్వకర్మాచరణం ద్వారా మానవుడు సిద్ధిని పొందుతాడు. సిద్ధి అన్నదొక చక్కని పదం. సాధారణంగా సిద్ధి అంటే ఒక అతీతశక్తి అని, ఒక మహత్తు అని అనుకొంటుంటాం. కానీ ఇక్కడ ‘కార్యసిద్ధి’ అని అర్థం.

ఇక్కడ భగవానుడు సృష్టికర్త అని మాత్రమే కాకుండా, సమస్త సృష్టిని వ్యాపించి ఉన్నాడని కూడా తెలుపుతున్నది. ఘటమేవిధంగా తన ఉపాదాన, కారణమైన మృత్తిక ద్వారా వ్యాప్తమై ఉన్నదో అదేవిధంగా సృష్టి కూడా భగవానుని ద్వారా వ్యాప్తమై ఉన్నది. సకర్మానుష్ఠానము ద్వారా ప్రతివారు భగవాను నారాధించాలి. ఆయా సందర్భాలలో ధర్మ నియతి కనుగుణంగా చేయలసిన కర్తవ్య కర్మ స్వకర్మ అవుతుంది. ప్రతి సందర్భంలోనూ – అది, గుంతలు త్రవ్వటం కావచ్చు. కారు నడపటం కావచ్చు. ఆఫీసులో పనిచేయటం

జ్ఞాపకం అనుమానాస్పదం. లిఖించిన అక్షరాలే కలకాలం నిలుస్తాయి

కావచ్చు. ఏదైనా సరే ఆయా విధి విధానాల ప్రకారం చేయవలసిన అవసరముంటుంది. సాధారణంగా ఒక సందర్భంలో ఏం చేయాలన్నది స్పష్టమవుతూనే ఉంటుంది. స్పష్టంగా ఉన్న కర్మచేస్తే అది భగవదారాధనవుతుంది.

ఈశ్వరుడు ప్రపంచాన్ని సృష్టించి విరమణ చేశాడని కాదు. సృష్టి కొనసాగుతూనే ఉన్నది. యోగ నిద్రలో శేషపాన్పుపై పవళించి ఉంటాడని విష్ణు భగవానుని గురించి చెప్పినప్పటికీ, అతడు జగత్ స్థితిని నియతిని కాపాడుతూ, తన పని చేసుకుంటూనే ఉన్నాడు. అతడి సన్నిధి మాత్రం చేతనే పనులు జరుగుతాయి. ప్రత్యేకంగా చేయవలసిందంటూ ఏమీ ఉండదు. అందుచేతనే అతడిని శేషపాన్పుపై పవళించి ఉన్నట్లుగా రూపకల్పన చేస్తారు. పాత వాటి స్థానంలో క్రొత్తవెప్పుడూ వస్తూనే ఉన్నవి కనుక క్రొత్తవెప్పుడూ సృష్టింపబడుతూనే ఉన్నాయి. వస్తువులు నిరంతరం మారిపోతూ ఉండటం మనం గమనిస్తూనే ఉంటాం. పోయినది మరల తిరిగి రాదు. సృష్టి లయలు క్రమం ప్రకారం జరుగుతున్నాయి. ప్రాతవి నశిస్తే గాని క్రొత్త వాటి సృష్టి వెనువెంటనే జరుగదు. ప్రాత సెకను (కాలం) పోతే గాని క్రొత్త సెకను ఉత్పన్నం గాదు. కాల ప్రమేయం లేకుండా ప్రపంచమంటూ ఉండదు. కాల స్వరూపమే భూత, భవిష్యదవర్తమానాలు. కాబట్టి త్రిమూర్తులు – బ్రహ్మ విష్ణు, రుద్రులు ముగ్గురు వెను వెంటనే పనిచేస్తూనే ఉన్నారు.

సృష్టిలో ప్రతి వస్తువు దాని దాని ప్రకృతిననుసరించి పనిచేస్తుంటుంది. మామిడి వృక్షం మామిడి ఫలాలనే ఇస్తుంది గాని నిమ్మ ఫలాలనివ్వదు. వృక్షములు బొగ్గు పులుసు వాయువును లోపలికి పీల్చుకుని ప్రాణవాయువును బయటకు వదులుతుంటవి. ముందుగానే ఏర్పడి ఉన్న నియమాల ప్రకారం ప్రతి వస్తువు యొక్క పోకడలను, కదలికలను మనం అంచనా వేయవచ్చు. ప్రతి వస్తువు విశ్వజననీయ నియతిననుసరించే పనిచేస్తుంటుంది. ఆ విధంగా ప్రతి ఒక్కటి ఈ విశ్వమహాయజ్ఞంలో పాలుపంచుకుంటుంది.. ప్రతి మొక్క పాలు పంచుకుంటున్నది. వాటికవసరమైన స్వాభావిక ధర్మములు, కదలికలు ఉన్నవి. అవి ఒక బద్ధమైన నియతిననుసరించి పనిచేస్తూ ఉంటాయి.

ఈ సృష్టి యజ్ఞంలో నేను గూడా భాగం పంచుకుంటూనే ఉన్నాను. కేవలం సాక్షిగా మాత్రముండాలని నన్నెవరూ ఆశించటం లేదు. సాక్షిగా మాత్రముండాలని నన్నాశిస్తే, కాళ్ళు చేతులు మొదలగు కర్మేంద్రియాలను నా కివ్వాల్సిన అవసరంలేదు. కనుక ఒక మానవునిగా ఎంచుకునే స్వాతంత్ర్యములు నాకివ్వబడ్డాయి. ఎంచుకునే స్వాతంత్ర్యము

**ఓ దేశపు ఔన్నత్యం జంతువుల పట్ల అది వ్యవహరించే తీరును బట్టి ఉంటుంది**

నాకివ్వబడ్డది గాబట్టి నానుండి ఏమాశించబడుతున్నది. ఈ సృష్టి మహాయజ్ఞములో నావంతేంచేయాలన్నది నాకు తెలియాలి.

శ్రీకృష్ణభగవానుడు బోధిస్తాడునీ "నియతికనుగుణంగా నీ కర్తవ్య కర్మలు చేయటం ద్వారా భగవరాధన చేయి" అటువంటి ఉపదేశం జంతువులకు, ఇతర ప్రాణులకు అవసరం లేదు. నియతికనుగుణంగా ప్రవర్తించేట్లుగా వాటి విషయంలో ఏర్పాటు చేయబడే ఉన్నది. కానీ మానవుడు మాత్రం ఆయా దేశ కాల, పరిసిత్థులలో తానేం చేయాలన్నది తెలుసుకోవాలి. అందుకతడికి నియతి గురించిన జ్ఞానముండాలి. ఆ జ్ఞాన మాధారంగా తాను చేయవలసింది ఎంచుకుంటాడు. ఈ ఆధారము, - లేక నియతియే విశ్వజననీయ నియతి - స్వేచ్ఛా సంకల్ప పూర్వకమైన నైతిక నియతి. ప్రతి ఆవు నీతివంతమైనదే. కనుకనే దానికి భగవద్గీత మొదలగు శాస్త్ర గ్రంథము లవసరము లేదు. అనైతికమైన ఆవు లేదు. క్రూరజంతువులు కూడా, ఆహారం నిలవజేసికొని ఇతర జంతువులకు లేకుండా చేయవు. దురాశకవి అతీతమన్నట్లుగా గోచరిస్తాయి. ఒక ఆవు తనదూడల కోసం కొంత నిలువ జేస్త చేయుగాక; అది పరిమితిలోనే ఉంటుంది. కానీ మానవుడలా కాదు. తన పుత్రులకు, మనుమలకు, మునిమనమల కొరకు కూడ సంపాదించి నియమంగా రావసిలన వాటిని, అవసరాలకు లేకుండా, అందకుండా చేస్తుంటాడు.

జంతువులు ఇతర ప్రాణులు స్వభావికంగానే ఈ విశ్వనియతి కనుగుణంగా ప్రవర్తిస్తుంటాయి. కనుక అవి ప్రవర్తించే తీరు తెన్నులను ముందుగానే అంచనా వేయవచ్చు. నీవింటికి వచ్చినప్పుడు నీవు యజమానివి గనుక మీ కుక్కతోక ఆడిస్తూ ఎదరొచ్చి పలకరిస్తుందని నీవు ఖచ్చితంగా చెప్పగలవు. కానీ ఎవరైనా వ్యక్తి చిరునవ్వు మొహంతో నీ ముందుకువచ్చి కరచాలనం చేస్తే, అతడు మైత్రీ భావంతో వచ్చాడని ఖచ్చితంగా చెప్పలేవు. కరచాలనం చేసిన మరుక్షణంలోనే తుపాకి బయటకు తీసి నిన్ను కాల్చే అవకాశం లేకపోలేదు.

*(సశేషం)*

**అగ్నిని - కరంటుని, అంటించుకోకుండా ముట్టు కొనకుండా, పట్టుకోకుండా, వాడు కొన్నట్లుగా, ప్రపంచాన్ని అలా అసంగంగా వాడుకొంటే అదే పరమార్థమునకు, వైరాగ్యమార్గం. పరమాత్మతో రాగం, మోహంపెంచుకో, ప్రపంచంతో కాదు. యిదే ఆర్టు ఆఫ్ లివింగు.**

**జాతీయ భావన రాజకీయ అభివృద్ధికి తప్పనిసరి**

# అంతరంగ పరివర్తన

ఆంగ్లమూలం - స్వామి చిదానంద అనువాదం - తిప్పరాజు కొండల్‌రావు

దివ్యాత్మ స్వరూపులారా ! ఈ సమాధి మందిరంలో గురుదేవుల ఆధ్యాత్మిక సమక్షంలో సమావేశమైన భగవత్ భక్తులారా, అన్ని నామ రూపాల వెనుక దాగి ఉన్న ఆ పరబ్రహ్మాన్ని చేరాలని సాధనచేసే జిజ్ఞాసువులారా, ధర్మాన్ని ప్రేమించే ముముక్షువులారా, సర్వవ్యాపియై మీరు స్మరించినా, స్మరించకున్నా సదా మీ వెంట ఉండే ఆ విశ్వాత్మ అనుగ్రహం మీ అందరికీ కలుగుగాక ! మీరు స్వచ్ఛమైన జీవితాన్ని గడుపుతూ మీరు ఎన్నుకున్న గొప్పనైన ఆ లక్ష్యాన్ని చేరడానికి గురుదేవుల ఆశీస్సులు మీపై ప్రసరించాలిగాక !

అదేవిధంగా – ఓ ఎడారిలో ఒయాసిస్సులా, ఓ నిశ్శబ్ద దీవిలా, తుఫాను తాకిడికి అతలాకుతలమయ్యే సముద్రంలాంటి నేటి ఆధునిక ప్రపంచంలో ప్రశాంతతను కలిగించే ఓ చక్కని మండపంలా, ఆధ్యాత్మిక జీవనానికి కేంద్రంలా – ఈ స్థలాన్ని ప్రసాదించిన ఆ విశ్వ అస్తిత్వం యొక్క కృపాకటాక్షాలు కలగాలని నా ప్రార్థన. వందలాది ఆటంకాలు ఎదురైనా, నేటి జీవితంలో వివిధ పరిస్థితులకు లోనై బాధలకు గురౌతూ కూడా ఆధ్యాత్మిక జీవనం గడపాలనే తీక్షణమైన కోరికగల సాధకులకు ఈ కేంద్రం ఒక అరుదైన కానుక. మీ అందరిపై గురుదేవుల ఆశీస్సులు ఉండాలిగాక !

ఆధ్యాత్మిక జీవనంలో తొలి అడుగు మోపిన సాధకులు, సాధన అంటే కొన్ని క్రియలు చేపట్టాలనే భావనతో ఉంటారు. ఈ కార్యక్రమాలు ఆసనాలు వేయడం, ప్రాణాయామం చేయడం, సూర్యనమస్కారాలు చేయడం, కొన్ని యోగిక క్రియలు కావచ్చు. మామూలు వ్యక్తులు ఆచరించని – చీకటిగా ఉన్నప్పుడే మేల్కొనడం, పవిత్రమైన గంగానదిలో స్నానం చేయడం, ఒక ఆసనంలో కూర్చోవడం, పూజ, జపం చేయడం, మనస్సును ఏకాగ్రత చేయడం, మాలలు త్రిప్పడంలాంటి – క్రియలు కావచ్చు. ప్రతి రోజు సంకీర్తన, జపం, ధ్యానం, పూజ, ఉపాసన చేయడం, ఫలపుష్పాదులు నివేదించడం, దానం చేయడం, నిస్వార్థసేవ

ఎక్కడ వెలుగు ఉంటే అక్కడ నీడ ఉంటుంది

చేయడం, పేదవారికి, రోగులకు సహాయం అందించడం, అనాథలను ఆదుకోవడం, చదువురాని వారికి చదువు చెప్పడం, గురువును సేవించడం, మానవాళికి సహాయ సహకారాలు అందించడం– ఇవన్నీ సాధనలో భాగంగా ఆచరించే కొన్ని క్రియలు, కార్యక్రమాలు.

చాలా మంది శ్రద్ధాళువులైన సాధకులు ఇవన్నీ యోగసాధన అనీ, సాధనాసారం అని భావిస్తారు. ఇవన్నీ శారీరకంగా చేసే కొన్ని క్రియలు. కొంత వరకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం సబబే. అయితే ఆధ్యాత్మి జీవనం, సాధన, యోగాభ్యాసం యొక్క సారం మన అంతరంగంలో పరివర్తన తేవడం. దీనిలో అంతరంగం అన్న పదం అతి ముఖ్యమైనది. ఇది లోలోన మార్పు, ముఖ్యంగా అంతరంగ పరివర్తన. మానవాళికి ఉత్తమమైన సందేశాలను అందించిన ఎందరో మహనీయులు ఈ విషయాన్ని దృఢపరిచారు, నొక్కి వక్కాణించారు. అయితే దీని ప్రాధాన్యతను చాలా వరకు అర్థం చేసుకోలేదనే చెప్పాలి. దీనికి రెండవ స్థానం ఇవ్వడమో, దీన్ని దాటి పోవడమో, లేదా పూర్తిగా విస్మరించడమో జరుగుతుంది.

చాలా మంది మహనీయులు “చిత్తశుద్ధి” ఉండాలని అంటుంటారు. ఇది శరీరాన్ని వేడి నీటితో, సబ్బుతో ప్రక్షాళనచేసే ప్రక్రియ కాదు. ఇది అంతరంగ నైర్మల్యం. తమో, రజో గుణాల నుండి సత్వగుణానికి, నకారాత్మక భావన నుండి సకారాత్మక భావనకు, అసుర ప్రవృత్తి నుండి దైవప్రవృత్తి వైపు మారడం. పురాతన సంస్కారాలకు, వాసలనకు, స్వభావాలకు బందీ అయిన మన స్వస్వభావంలో మార్పు కలిగించడం. మనం ఆధ్యాత్మిక జీవనంలో ప్రవేశించడానికి ముందున్న స్థితి కాదు. కాని ఇది అంత తొందరగా, సులభంగాపోదు. ఇది మన లౌకిక అస్తిత్వానికి, ప్రాపంచిక స్వభావానికి సారభూతం. మనందరం ఈ విధంగానే జన్మనెత్తాము.

మీరు మీ అధ్యాత్మిక జీవనంలో, యోగాభ్యాసంలో, సాధనలో ఈ అంతరంగ మార్పు కలిగించాలనే తీవ్రమైన ప్రయత్నంచేస్తే తప్ప, ఆధ్యాత్మిక జీవనంలో సాధనలో ఇది ఒక ముఖ్యమైన అంశంగా గుర్తిస్తే తప్ప, ఈ మార్పు రావాలని మీరు ప్రత్యేక దృష్టిని కలిగియుంటే తప్ప, దురదృష్టవశాత్తు ఇది సాధ్యం కాదు. దీన్ని సాధిస్తే తప్ప మీరు ఆచరించే క్రియలు – వేకువనే స్నానం చేయడం, ఏకాదశివ్రతం పాటించడం, మహాశివరాత్రి రోజు జాగరణ చేయడం, భగవద్గీతను పారాయణం చేయడం, మనం ఆశించే ఫలితాన్ని కలిగించవు.

**చీకాకులనే పాఠశాలలో క్రమశిక్షణ పెంపొందుతుంది**

ముఖ్యమైన విధానాన్ని అర్థం చేసుకోకపోవడం, దాన్ని విస్మరించడం. అదే చిత్త శుద్ధి.

ఒక మనిషి ఏమి ఆలోచిస్తాడో, ఏమి భావన చేస్తాడో, దేన్నీ నమ్ముతాడో – అదే విధంగా మారుతాడు. **"మన ఏవమనుష్యాణాం, కారణం బంధమోక్షయో"** అనేది ఆర్యోక్తి. – మానవుల్లో బంధానికి, మోక్షానికి మనసే కాకరణం. మహాత్మగాంధీగారి సమస్త భారతదేశంతో **"సబ్‌కో సన్మతి దే భగవాన్"** అని గానం చేయించారు. ఈ మంచి (మనస్సు)లో ఎల్లప్పుడూ సదాలోచనలు, వ్యతిరేక భావనలేని నిర్మలమైన ఆలోచనలతో నిండి ఉండాలి. పరమాత్మపై మనస్సును లగ్నంచేసి లక్షలాది భక్తులు ఇలా ప్రార్థన చేస్తారు.

**"ధియో యోనః ప్రచోదయాత్" – "ఓ భగవాన్, సమస్త అంధకారానికి ఆవల ఉన్న కాంతులకే కాంతి అయిన మహాత్మా, ముల్లోకాలలో గొప్పగా ఆరాధింపదగిన వాడా ; నాపై దయ చూపి నా అంతరంగాన్ని కాంతివంతం గావించు. నా అంతరంగం నుండి అంధకారాన్ని, కాంతికి అడ్డంకిగా నిలిచే సమస్తాన్ని తొలగించు. నా అంతరంగంలో కాంతిని నింపు, ఉద్ధరించు, స్వచ్ఛపరచు".**

ఇది సత్య, సనాతన, వైదిక ధర్మంలోని కేంద్ర ప్రార్థన. వైదిక జీవన సరళిని పాటించే లక్షలాది మానవులు ఈ విధంగా ప్రార్థన చేస్తారు. **"మా అంతరంగం నుండి అంధకారం తొలగించబడాలిగాక ! మా అంతరంగం ప్రకాశవంతమగుగాక !"**. మన పూర్వీకులు మనంకందించిన అద్భుతమైన ఈ ప్రార్థన యొక్క ప్రాధాన్యత అర్థమయ్యిందా ? మన అంతరంగంలో, మన అంతఃకరణలో, మన సూక్ష్మ శరీరాలలో, మన మనోమయ, విజ్ఞానమయ కోశాల్లో పరివర్తన రావాలని మన పూర్వీకుల సందేశాల అంతరార్థం అర్థమయ్యిందా ?

పరివర్తనలో ప్రధాన అంశం ఇది. సాధన బాహ్యస్థాయికన్నా అంతరంగ స్థాయిలో జరగాలి. బాహ్యసాధన ఒక సహాయకారి, ఓ ప్రాథమిక సాధన. మనం ఆధ్యాత్మిక జీవనం గడపడానికి, అంతరంగంలో అభివృద్ధి చెందడానికి, భగవంతునివైపు ఉన్నత స్థాయికి పయనించడానికి సరైన స్థితిని కలుగజేస్తుంది. సక్రమ అంతరంగ పరివర్తనయే యోగాభ్యాసానికి, సాధనకు ముఖ్యమైన సారం. ఇది హృదయంలాంటిది. ప్రార్థన, జనం, ధ్యానం, ఆరాధన, సేవ – ఇవన్నీ నీ అంతరంగానికి దివ్యత్వాన్ని ఆపాదించడానికి, ఉన్నత స్థాయికి చేర్చడానికి, మన ఆలోచన, భావసరళిలో మార్పు తేవడానికి, అన్ని విషయాలను

ఎక్కడ ఉత్తమమైన క్రమశిక్షణ ఉంటుందో అక్కడ స్వాతంత్ర్యం పరిఢవిల్లుతుంది

మరో దృష్టితో చూడడానికి, అన్ని పరిస్థితులకు సున్నితంగా, పవిత్రంగా ప్రతిస్పందించడానికి– ఆసరగా ఉంటాయి. అందుకే మన అంతరంగిక విషయానికి ఎంతో ప్రాధాన్యత ఉంది.

పాండిచేరిలోని మహానుభావుడు శ్రీ అరవింద ఘోష్ ఓ క్రొత్త వాక్యాన్ని రూపొందించాడు. "నా యోగా శారీరకం కాదు. నా యోగా మానసికం కూడా కాదు. ఇది మనస్సుకు అతీతంగా ఉన్న యోగా. దీని "సూప్రామెంటల్ యోగా అంటాను" అని సెలవిచ్చారు. అంతరంగ మార్పు గురించి మనకు సరైన అవగాహన కలగడానికి గురుదేవులు ఓ అసమానమైన గ్రంథాన్ని రచించారు. దీనికి సమాధానమైన గ్రంథం సమస్త ప్రపంచంలోనే లేదు. అదే "మైండ్ ఇట్స్ మిస్టరీస్ అండ్ కంట్రోల్".

సందిగ్ధం, అజ్ఞానం, విపరీత తర్కం, మొండితనం, ప్రతి విషయాన్ని నకారాత్మక దృష్టితో చూచే దృక్పథం నుండి సంపూర్ణ స్పష్టత, సంపూర్ణ స్వచ్ఛత, సంపూర్ణంగా అర్థం చేసుకోవడం వైపు కలిగే దృక్పథం, అంతరంగ పరివర్తన గరించి సవిస్తరంగా విశదీకరించే గ్రంథరాజమిది. శ్రీ భగవద్గీతలో మొదటి అధ్యాయంలోని అర్జునునికి పదునెనిమిదవ అధ్యాయంలోని అర్జునునికి భూమ్యాకాశమంత వ్యత్యాసం ఉంది. పదునెనిమిదవ అధ్యాయంలో సంపూర్ణంగా పరివర్తన చెందిన అర్జునుడు శ్రీకృష్ణ పరమాత్మ ముందు నిలుచుంటాడు.

సంపూర్ణ అంతరంగ పరివర్తన ఈ వాక్యంలో చూచాయగా అగుపడుతుంది. **"నీవు మరో జన్మనెత్తిన కాని స్వర్గంలో అడుగిడలేవు".** ఇది శారీరక పునర్జన్మ కాదు. పరివర్తన చెందిన ఆత్మతో నిర్మలమైన నీటిలో జన్మనెత్తడం. మాలిన్యం నుండి స్వచ్ఛతవైపు కలిగే పరివర్తన ఇది. సంపూర్ణ అంతరంగ శుద్ధతతో మరో జన్మనెత్తాలి. భగవంతుడు, ప్రపంచం పట్ల నూతన జీవన విధానంతో, నూతన దృక్పథంతో జీవించడం. ఆత్మలో, నీటిలో మరో జన్మనెత్తడం అంటే అర్థం ఇదే. విశ్వజననీయంగా ప్రక్షాళనచేసే పదార్థం నీరు. సమస్త మాలిన్యాన్ని కడగడానికి నీటిని వాడుతారు. పైన ఉదహరించిన వాక్యానికి వివరణ కోరగా ఓ మధ్య ప్రాచ్య మహనీయుడు ఇచ్చిన వివరణ ఇది.

ఈ నూతన అంతరంగ పునర్జన్మలో ప్రాచీన సంస్కారాలు, వాసనలు, అహంకారం, అజ్ఞానం – కామం, క్రోదం, లోభం, మోహం, మదం, మాత్సర్యం, ఈర్ష్య, తృష్ణ, స్వార్థంగల అస్తిత్వం నశించాలి. దానిని అసలు అస్తిత్వమే ఉండకూడదు. వాటి స్థానంలో పూర్ణసత్వగుణం– దయ, కరుణ, స్వచ్ఛత, సత్యసంధత, ఉన్నతమైన వ్యక్తిత్వం, సదాచారం, ఓర్పు, సహనం,

ఎన్నుకున్న దానికోసం ప్రయత్నించి నెగ్గడంలోనే కీర్తి ఉంటుంది

భక్తి, శ్రద్ధ – ఇవన్నీ అలవర్చుకోవాలి. పాత వ్యక్తిత్వం నశించిపోయి నూతన వ్యక్తి ప్రకటిత మౌతాడు. ఇదే ఆధ్యాత్మిక జీవనం, సాధన యొక్క సారం. ఈ దిశగా ప్రతి వ్యక్తి శ్రమించాలి, ప్రార్థన చేయాలి. "నేను ఆచరించే బాహ్య ఆధ్యాత్మిక క్రియలకు, యోగాభ్యాసాలకు, సాధనలకు– నా అంతరంగ పరివర్తన అనుకూలంగా ఉందా ? వాటితో సరితూగుతుందా, విస్మరించబడిందా?" అని నిరంతరం ఆత్మపరిశీలన చేసుకోవాలి. బాహ్యసాధనల కన్నా అంతరంగ సాధన, అంతరంగ యోగా ఎంతో ముఖ్యమైనవి. ఈ విధంగా ఆధ్యాత్మిక జీవనం, సాధన, యోగాభ్యాసం యొక్క హృదయాన్ని, కేంద్రాన్ని అర్థం చేసుకోవాలి.

ఆధ్యాత్మిక జీవనం, యోగా, వ్యక్తిగత ఆధ్యాత్మిక సాధనలోని సత్యాన్ని గ్రహించడంలో భగవంతుడు మీకు అనుగ్రహం కలిగించాలిగాక ! ఇది ఆత్మీయం, అంతరంగిక, పునర్జన్మ, ఇదొక పరివర్తన, స్వచ్ఛపరుచుట, అంతరంగాన్ని సంపూర్ణంగా ప్రక్షాళన చేయడం. భగవంతుడు మీ అందరినీ దీవించాలిగాక !

ఓం నమో నారాయణాయ !

✶

**అజ్ఞానం అనే చీకటిలో, అంతఃకరణ అనే తెరమీద, చిత్‌ప్రకాశం అనే ఆర్కులైటు, వాసనా సంస్కారములు అనే ఫిలిం ద్వారా మాయ అనే భూత అద్దం ఈ జగత్ అనే సినిమా కనబడుతుంది. అంతా ఆర్కులైటు (సాక్షి-తాను) ఆడే జగన్నాటకమే.**

**✶ ✶ ✶**

**యంత్రాన్ని - ఎలక్ట్రానిక్‌ని, ఇంటర్‌నెట్టుని, టాబ్‌ని, ఐఫోన్‌ని మాయని నమ్మినట్లు, సద్గురువుని, శాస్త్రాన్ని, మంత్రాన్ని దైవీ శక్తిని నమ్మి జీవిస్తున్నానా ?**

కష్టాలను తప్పించుకునే వారికంటే, వాటిని అధిగమించే వారే విజయం సాధించగలరు

# పాప పరిహారం

- ఆకుల రామయ్య

చెట్లు పండ్లను ఇస్తాయి. ఇది సహజ కర్మేగాని పుణ్యకర్మకాదు. నదులు నీళ్లిస్తాయి. ఆవులు పాలిస్తాయి. మొక్కలు పూలిస్తాయి. ఇవన్నీ పరోపకారాలే. అయితే ఈ పరోపకారాలన్నీ సహజకర్మలే ! వీటికి పుణ్యఫలం రాదు. ఇవన్నీ ప్రకృతిలో సహజంగా సాగుతున్న కర్మలేగాని, సంకల్పించి చేసినవి కావు. కనుక ఈ కర్మలకు దృష్ట (గోచరించే) ఫలమేలేదు. ఇక పుణ్యఫలం అనే అదృష్టం (కనిపించనది) ఎలా ప్రాప్తిస్తుంది? మనిషి విషయం వేరు. స్వేచ్ఛ ఉండి, ఆలోచించి కర్మమాచరిస్తాడు మనిషి. కనుక, అతడు కర్మాధికారి (కర్మణ్యేవాధికారస్తే). పాలిచ్చినా ఆవుకు పుణ్యం రాదు. కాని, మనిషి సత్కర్మలాచరిస్తే సత్ఫలితాలను పొందుతాడు.

పుణ్యము ఇసుమంతైనను లేదు. బ్రతుకంతా పాపపు పనులే. అనుభవించకుండా నశించనిది ఏదియో అదియే పాపము. పుణ్యఫలములను “కృష్ణార్పణం” చేయవచ్చును. పాప ఫలములను మనమే అనుభవించాలి. అయినా మానవుడు పాపకర్మాచరణమును మానుట లేదు. అనేక జన్మలలో అసంఖ్యాకములైన దుష్కర్మలను ఆచరించిన దోషానికి నేడు దుర్గతిని అనుభవించుచున్నాము. అయినా దుష్కర్మలను మానవులు మానలేకున్నారు. “మానవా, ఈ పాడుకర్మలను మానవా ? అనే హెచ్చరిక వినిపిస్తూనే ఉంది. పరితపిస్తున్నావా? పశ్చాత్తాపముతో కుమిలి పోతున్నావా? భయపడకు. భగవానుని అభయహస్తము నిన్ను రక్షిస్తుంది. గీతామాత అమరసందేశం నిన్ను బుజ్జగిస్తుంది.

**అపిచేత్సు దురాచారో భజతే మామనన్యభాక్**
**సాధురేవ సమంతవ్యః సమ్యగ్వ్యవసితోహిసః (గీత 9-30)**

మిక్కిలి దురాచారుడైనను అనన్యభక్తితో నన్ను భజించినచో, అతనిని సత్పురుషునిగానే భావింపదగును.

గతములో ఆచరించిన పాపకర్మల యొక్క ఫలితాలు ప్రారబ్ధరూపంలో పర్వతములవలె

**దౌర్జన్యాలకు కారణం అజ్ఞానమే**

ఎదుట నిలిచి దాట శక్యముగాకుండా ఉన్నాయి. అడ్డు గోడవలె ఆవరోధాలైయున్నాయి. ప్రతిరోజు మనం తెలిసో తెలియకో, వాక్కు ద్వారాగాని, కర్మల ద్వారాగాని, ఆలోచనల ద్వారాగాని అనేక పాపాలు చేస్తూ ఉంటాము. చేయదగినవి చేయక కొన్నిపాపాలు, చేయకూడనివి చేసి మరికొన్ని పాపాలు మూటగట్టుకుంటాము.

నేడు చేసే పాపాలు చాలా తక్కువగానే తెలుస్తున్నా, ఈ నాటి పాపాలకు ప్రేరణలుగా, పునాదులుగా పాపాలు మాత్రం పర్వతరూపాలుగా ఉంటాయి పాతవి ప్రక్షాళనం కాకపోగా, క్రొత్తవి తోడుగా చేరిపోతున్నాయి. ఈ పాపాల నుండా విడివడి అంతఃకరణ శుద్ధి పొందటానికి భక్తి ఉపకరిస్తుంది. నామము సహకరిస్తుంది. పూజ మనస్సును శుద్ధిచేస్తుంది. జపము పాప నాశనానికి దోహదం చేస్తుంది. భక్తి పూర్వకమైన కార్యాలు పాపులను పరిశుద్ధంచేసి పవిత్రులుగా మార్చుతాయి.

✶

ఓం తత్సత్ లోకాస్సమస్తాస్సుఖినోభవంతు

**ఓ జీవీ ! నీవు యెవరవు? యెక్కడ నుండి వచ్చితివి? యెక్కడికి పోతావు? యెందుకు వచ్చావు? నీవు యేమి సాధించావు? యేమి తెచ్చితివి నీవెంట ఏమి కొనిపోతావు? అసలు యీ జన్మకే యీ విధంగానే ఎందుకు, ఇలా పుట్టితివి? అన్ని ... నిన్ను నీవే - నేను ఎవ్వరు? అని బాగా లోతుగా ఆలోచించు.**

**✶ ✶ ✶**

**నాది, నీకు, నావారు, నా కొలుకు కన్నా - నేను ముఖ్యం - నీవు వుంటేనే యివీ అన్ని ! నేను ఎవరు? యిది ఏమిటి ? అని ఆలోచించు.**

ఆత్మానుభవం ఉన్నవారి వద్ద వాచాలత ఉండదు

# విజయవంతంగా జీవించాలి

- డా॥ గంధం నారాయణ

అద్భుతమైన సృష్టిలో మానవుడు పరమాద్భుతమైన సృష్టి. జీవితం అరుదైంది, అమూల్యమైనది. జీవితంలో ప్రయత్నంచేసి ఉన్నత స్థితికి చేరుకునేందుకు కృషి చేయడం అవసరం. **కలలు కనాలి కన్న కలలు సఫలీకృతం చేసుకోవడానికి ప్రయత్నం చేయాలి.** జీవితానికి గమ్యం ఉండాలి, ఉంటుంది. నిర్దేశించుకున్న గమ్యాలను చేరుకోవడం అంటే కన్న కలలు సాకారం చేసుకోవడమే. ఉన్న స్థితినుంచి ఉన్నత స్థితికి చేరుకోవాలనే అభిప్రాయం అందరికీ ఉంటుంది. **సాఫల్యమే సిద్ధించినా వైఫల్యమే సంప్రాప్తించినా పట్టు సడలకుండా ముందడుగు వేస్తూ సాగిపోవాలి.**

ప్రతి ప్రయత్నము సఫలం కావాలని, గమ్యాన్ని చేరే గమనం ఎక్కువ వేగవంతంగా ఉండాలని, లక్ష్యాలను సాధించడంలో విజయం వరించాలని, అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని, కన్న కలలు సాకారం చేసుకోవాలని అందరూ ఆశిస్తారు. అలా ఆశించిన అందరిలో కొందరు తమ ఆశయాలను సపలీకృతం చేసుకోవడంలో విజయం సాధిస్తే, మరికొందరి విషయంలో అలా జరగడంలేదు. అనుకున్నది సాధించిన వారి విజయ రహస్యాలు కొన్ని ఉంటే అలా జరగని వారి విషయంలో జరగకపోవడానికి కారణాలు కొన్ని ఉండే ఉండాలి. ఈ వివరాలను తెలుసుకోవడం చాలా అవసరం.

మనం ఉపయోగించే వస్తువులన్నీ నాణ్యతాపరంగా ఉన్నతంగా ఉండాలని కోరుకుంటాము. ఇందుకుగాను, తయారీదారు ఉపయోగించే ముడిసరుకు నాణ్యమైనదిగానూ, తయారీకి అనుసరించే ప్రక్రియ సరియైనదిగానూ ఉండటం అవసరం. ముడి సరుకులోగానీ, తయారీ ప్రక్రియలోగానీ లోపం ఉంటే ఫలితాలు ఆశించినట్లు ఉండవు. అదే విధంగా జీవితంలోని ప్రయత్నాలలో విజయం వరించాలంటే అనుకున్నవన్నీ అలాగే జరగాలనుకుంటే వ్యక్తి అర్హతలు, సౌశీల్యములతోపాటు లక్ష్యశుద్ధి, సాధన రెండూ తగినట్లుగా ఉండాలి.

**ప్రతివాడు ఓర్పుతో ఉండలేడు. అలా ఉన్నవాడే తనను తాను జయించగలడు**

ఇక్కడ అర్హత, సౌశీల్యాన్ని ముడి సరుకుతోనూ, లక్ష్యశుద్ధి, సాధనను తయారీ ప్రక్రియతోనూ పోల్చుకోవచ్చు.

అర్హతలు గుర్తించి పెంచుకుంటూ పోవాలి. అలా అర్హతలు పెంచుకుంటూ పోవడంవల్ల ఏర్పడే మంచి గుణాలు, మంచి అలవాట్లు సౌశీల్యం కింద భావించాలి. అర్హతల, సౌశీల్యం వల్ల మంచి ఆశయాలు ఏర్పడతాయి. ఆ మంచి ఆశయాలకై ఎలాంటి లక్ష్యశుద్ధి ఉంటే, ఏ రకమైన సాధనచేస్తే అనుకున్న మంచి ఆశయాలను సాధించుకోగలమో, సిద్ధింప చేసుకోగలమో అప్పుడు ఆ ఆలోచనలు వస్తాయి. అందుకని ఈ రెండూ మనం ఏర్పాటు చేసుకున్న లక్ష్యం లేదా గమ్యాన్ని ఆధారంగా చేసుకొని మారుతూ ఉంటాయి.

ఈ క్షణం వరకు జరిగిపోయిందేదో జరిగిపోయింది (గతం గతః) జరిగిపోయినదాని గురించి చింతించి ప్రయోజనం లేదు. భవిష్యత్తు మాత్రం మనం నిర్ణయించుకున్న పద్ధతిలో రూపుదిద్దుకోవడానికి అవకాశం ఇస్తుంది. బలహీనతలు కొన్ని ఉంటే పెరగకుండా ఆపే ప్రయత్నం చేద్దాం. చెడును తగ్గించుకునే ప్రయత్నం ఎవరికి వారే చేయాలి. గతం మన చేతుల్లో లేదు. గతాన్ని మార్చలేము. గతంలో జరిగిన పొరపాట్లు ఆగాలి. గతం అలాగే ఉంది కాబట్టి ముందు ముందు కూడా అలాగే ఉంటుంది అని అనుకోవద్దు. గతానికి భవిష్యత్తుకు మధ్యన గీతగీసి ఆ రెంటినీ వేరుపరచి ప్రయత్నం ద్వారా భవిష్యత్తును బంగారం లాగా మార్చుకోవచ్చు. ఖచ్చితంగా ఇది అందరికీ సాధ్యమే.

ప్రతి మనిషిలోనూ మంచి తప్పనిసరిగా ఉంటుంది. ఉన్న మంచిని గమనించి పెంచుకోవాలి. మంచి అలవాట్లు మంచి ఆలోచనలు పెంచుకోవాలి. ప్రయత్నపూర్వకంగా పెంచుకున్న మంచి వల్ల అర్హతలు పెరుగుతాయి. సౌశీల్యం పెరుగుతుంది. నీతి, నిజాయితీ, ఆలోచనలు, అలవాట్లు, కార్యనిర్వహణ సామర్థ్యం పెరుగుతాయి. ఇలా మొత్తం వ్యక్తిత్వం ఉన్న స్థాయి ఉన్నత స్థాయికి ఎదుగుతుంది. ఇలా అర్హత, సౌశీల్యము పెంచుకోవచ్చు.

జీవితం ప్రయోజనం ఏమిటి? ప్రయోజనవంతమైన జీవితం జీవించడమే. ఎవరికి వారే తమకు కావలసిందేమిటో తమ జీవితంలో ఏం సాధించాలనుకుంటున్నారో నిర్ణయించుకోవాలి. జీవితాశయం విషయంలో స్పష్టత చాలా ముఖ్యమైన అంశం. స్పష్టత ఎంత ఎక్కువగా ఉంటే సందిగ్ధత అంత తగ్గిపోతూ ఉంటుంది. స్పష్టత పెరిగే కొద్దీ, తడబాటు తగ్గుముఖం పడుతుంది. లక్ష్యం నిర్ణయించడానికి పూనుకుంటున్నప్పుడు, ఆ ప్రక్రియలో ఇమిడి ఉన్న ప్రతి దశలోనూ, ప్రతి అంశం విషయంలోనూ, పరిపూర్ణమైన లేదా సాధ్యమైనంత

**ఓర్పు లేకపోవడం ఒక రకమైన దౌర్జన్యం. అది ప్రజాస్వామ్య ప్రగతికి అవరోధం**

ఎక్కువ స్పష్టతతో ఉన్నప్పుడే నిర్ణయం లోపరహితంగా ఉంటుంది. ఆ మేరకు ప్రణాళికా రచన నాణ్యంగా ఉంటుంది. మొదట ఏ రంగంలో కృషి చేయాలనుకుంటున్నారో నిర్ణయించుకోవాలి. ఎవరి ఆలోచన వారిదే అయి ఉండాలి. మరెవరినో అనుసరించే ప్రయత్నం మంచిది కాదు. అభిరుచి, అవసరాలు, అవకాశాలు, బలాలు, బలహీనతలు, సాధ్యాసాధ్యాలు, వనరుల లభ్యత, లభ్యమయ్యే సమయం, ఆర్థిక పటిష్టత, ప్రత్యేక పరిస్థితులు మొదలైన అంశాలన్నింటినీ ఆధారంగా చేసుకుని నిర్ణయం తీసుకోవాలి. దీర్ఘకాలంలో ఈ అంశాలన్నింటిలో ఏర్పడే మార్పులను ఊహించి వాటి ప్రభావాన్ని అంచనా వేసి పరిపూర్ణ అవగాహనతో దృఢమైన నిర్ణయం తీసుకోవాలి. ఒకసారి తీసుకున్న నిర్ణయం సాధారణంగా మార్చుకోవలసిన అవసరం, ఆలోచన రాకూడదు. రాజీ ధోరణి, బద్ధకం, భయం లాంటి వాటిని దూరంగా ఉంచి, సరియైన ఆలోచనచేసి, తగు నిర్ణయంతీసుకుని, లక్ష్యం ఏర్పాటు చేసుకోవాలి. ఉద్రేకంగా ఉన్న సమయంలో సరియైన నిర్ణయం సాధ్యం కాదు. లక్ష్య నిర్ణయంపై వీటి ప్రభావం పడకుండా జాగ్రత్తపడాలి. లక్ష్యాన్ని అంతర్గత విభాగాలుగా విభజించి, ప్రతి భాగాన్ని సాధించడానికి నిర్దిష్ట సమయాన్ని కేటాయించి, ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ఉండాలి. లోపాలు ఉంటే, వాటిని అధిగమించడానికి తగిన చర్యలు చేపట్టాలి.

మీ జీవితం లక్ష్యం ఏదైనప్పటికీ, దానిని నిర్ణయించుకోవడంలోని ముఖ్య అంశాలను సూచన ప్రాయంగా తెలుసుకున్నాము. ఈ విషయంపై ప్రత్యేకంగా ఎన్నో పుస్తకాలు ఉన్నాయి. వాటిలో కొన్నింటినయినా సంప్రదించడం లాభదాయకంగా ఉంటుంది.

లక్ష్యాన్ని సాధించడానికి అవసరమైన గుణగణాలు వాటి పాళ్లలో సందర్భాన్నిబట్టి తేడాలుండటం వాస్తవమే అయినా దాదాపు అన్ని లక్ష్యాల సాధనలోనూ అవసరమైనవిగా, కొన్ని ప్రాథమిక లక్షణాలను పేర్కొనవచ్చు. ఆ జాబితాలో బుద్ధి, బలం, యశస్సు, ధైర్యం, నిర్భయత్వం, ఆరోగ్యం, చైతన్యం, వాక్పటుత్వం ప్రధానమైనవి.

– (యువభారతి సౌజన్యంతో)

**నలగని ఇస్త్రీ బట్టలేసుకుని నలుగురిలో తిరిగేవారిని**
**మంచివారనుకుని మోసపోతున్నాం ...**
**మనం ... మనల్ని నలిపేశాక తెలుస్తుంది**
**వారి ముంచేతనం**

**అందం పడవడికలో ఉంటుంది. కానీ ఆడంబరంలో కాదు**

# స్వాతంత్ర్యవీర ఉయ్యాలవాడ నరసింహారెడ్డి

- కె.వి.ఆర్.

## నరసింహారెడ్డి పూర్వీకులు

రాయలసీమ ప్రాంతంలోని 'నొసము' సంస్థానాన్ని జయరామి రెడ్డి పరిపాలిస్తున్నాడు. ఈ సంస్థానం క్రింద అరవై గ్రామాలు ఉన్నాయి. వీరు పేదసాదలకు దానధర్మాలు చేస్తూ అన్ని గ్రామాల ప్రజల రక్షణ విషయంలో తగిన శ్రద్ధ తీసుకొంటూ ఉత్తమ పరిపాలకునిగా పేరు ప్రఖ్యాతులార్జించారు.

ఏదో ఒక కారణం చూసి సంస్థానాలెన్నిటినో బ్రిటిష్ వారు స్వాధీనం చేసుకొంటున్నారు వారి దృష్టి 'నొసము' మీద పడింది. నొసంలో కొద్ది మాత్రమే రక్షణబలముంది. ఆ బలానికి థగ్గులు పిండారీల్లాంటి వారిని నిల్వరించే శక్తి మాత్రమే ఉంది. అటువంటి పరిస్థితుల్లో బ్రిటీషు సైన్యం నొసంను ఆక్రమించాలనే ప్రయత్నం చేస్తున్నట్టు తెలిసింది.

పరిసర ప్రాంతాల్లోని, దేశంలోని ఎందరో సంస్థానాధిపతులూ, రాజులు బ్రిటీషువారి నెదిరించి తమ సంస్థానాల్లో రక్తం పారేట్టు చేయడం కంటే సంధే ముఖ్యమని భావించి ఏవేవో ఒడంబడికలు చేసుకొని తమ రాజరికం కాపాడుకొంటున్నారు.

జయరామిరెడ్డి ఈ విషయాలన్నీ తెలుసుకొని, ఆయుధ సమీకరణం, యుద్ధం సాధ్యం కాదని నిర్ణయించుకొని బ్రిటీషువారిచ్చే 'తవర్జీకి' (వార్షికభృతికి) అంగీకరించారు. ఇష్టం లేకున్నా ప్రజాసంక్షేమం దృష్ట్యా ఈ పద్ధతికి ఒడంబడక తప్పలేదు.

వయసు మీద పడుతున్నది. తనకు పుత్రసంతానం లేదు. అందువల్ల తన కూతురు కొడుకు తన మనుమడూ అయిన మజ్జరి నరసింహారెడ్డిని దత్తు తీసుకొన్నాడు. భవిష్యత్తులో రాయలసీమ స్వాతంత్ర్య వీరునిగా, రేనాటి సింహంగా, రేనాటి సూర్యునిగా, స్వాతంత్ర్య వీర ఉయ్యాలవాడ నరసింహారెడ్డిగా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకొన్నది జయరామిరెడ్డి దౌహిత్రుడైన ఈ నరసింహారెడ్డియే.

**నేనే ఆచరించని దాన్ని ఇతరులకు ఆచరించమని చెప్పడం నా జీవిత సూత్రాలకు విరుద్ధం**

## నరసింహారెడ్డి చదువు సంధ్యలు

రేనాటి సీమలో కుందేటి నది చిన్న నది. ఆ నదికి పడమట రూపన గుడి అనే గ్రామముంది. నరసింహారెడ్డి అక్కడే జన్మించాడు. ఆ ఊరికి తూరుపుదిక్కున ఉయ్యాలవాడకు రావడం జరిగింది. అక్కడికి దగ్గరే గుళ్ళదుర్తి అనే ఊరుంది. అక్కడకూడా వీరి తల్లిదండ్రులకు ఒక ఇల్లుండేది. అందువల్ల నరసింహారెడ్డి బాల్యం మొదట రూపనగుడిలో తర్వాత ఉయ్యాలవాడ, గుళ్ళదుర్తి గ్రామాలలో గడచిపోయింది. అయితే ఎక్కువగా ఉయ్యాలవాడలో ఉన్నందువల్ల ఆ పేరే ఇంటి పేరన్నట్లు నిలిచిపోయింది. మజ్జారి అనే పేరు మరుగునపడింది.

చిన్నతనంలోనే ఆటపాటల్లో అందరికన్నా ముందుండేవాడు. ఆయాగ్రామాలలోని అయ్యవార్ల దగ్గర చదువుకొన్నాడు.

చదువుల్లో ఎదుగుతూ, అన్ని విద్యల్లో ఆరితేరుతూ, ఆజానుబాహుడై ఎదుగుతున్న తన మనుమడు నరసింహారెడ్డిని తన తర్వాత వారసునిగా ప్రకటిస్తూ జయరామిరెడ్డి దత్తు తీసుకొన్నాడు.

## నరసింహారెడ్డి వ్యక్తిత్వం

సాము గరిడీల్లో ఆరితేరిన నరసింహారెడ్డి పుక్కిటిబట్టి ఊదిన గులకరాళ్ళు తగిలి చెట్టుమీది పిట్టలు క్రిందపడేవి. నెత్తిన కాషాయవర్ణ సుశోభితమైన పట్టురుమాలు, ఫాలభాగం మీద దీటైన వైష్ణవ నామం, సుదీర్ఘ ధవళనేత్రాలు, నిమ్మకాయలు నిలిచే గుబురు మీసాలు, చేత శత్రుమస్తక విచ్ఛేదనార్థమై సర్వదా సంసిద్ధమై ఉన్నట్లు కనుపించే ఖడ్గం, ముఖంపై అపూర్వకాంతి ఇదీ ... ఆయన రూపం. కొట్టవచ్చే నిండైన విగ్రహం. ఆయనలోని దీక్ష పనివేగం చూసేవారికి ఆయనొక మహోదాత్తవీరునిగా కనిపించేవాడు. ఆయనతో సాన్నిహిత్యంగా మెలగిన వారికి పరమశాంత మూర్తిగా కనిపించేవారు. శత్రువుకు శివుడు; తనను ఆశ్రయించినవారికి కల్పవృక్షం.

తనను దర్శించడానికి వచ్చిన పండితులతో కవులతో కవితాగోష్ఠి నిర్వహించే సాహితీప్రియుడు నరసింహారెడ్డి. కృష్ణపాడు నివాసి అయిన వెంకట సుబ్బయ్య పంతులు రెడ్డితో కళాతత్త్వ విషయాలు మాటాడే వారు. ఓబుళాచార్యులు సంస్కృతాంధ్రాలు నేర్పిన సాహిత్య గురువు. గుఱ్ఱమెక్కి ఖడ్గం చేత బట్టి ప్రజల కాత్మ బంధువుగా మంచి చెడ్డల

నిజమైన అందం మనోమాలిన్య శుభ్రతలో ఉంది

నరసికొంటూ అందరినీ పలకరించి తోడ్పడే ఆర్తత్రాయణుడన్న పేరు ఆయనకున్నది. ఆంగ్లేయుల దౌష్ట్యాలకు ఆగ్రహం చెందుతున్నా కాలం కొరకు ఎదురుచూస్తున్నాడు.

## మూర్తీభవించిన స్వాభిమానం

తన తాతగారి చివరి దశలో ఏటేటా ఇచ్చే భరణం ప్రస్తుత నొసము కోట అధిపతి అయిన నరసింహారెడ్డికీ వస్తుంది. ఒకసారి భరణం ఇచ్చే తహసిల్దారు తలబిరుసుగా మాటాడితే జాగ్రత్త అని హెచ్చరించాడు. ఇక అతని ముఖం చూడననుకొని భరణం నిమిత్తం తన ఉద్యోగిని పంపించాడు.

తనను హెచ్చరించిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని ఎలాగైనా అవమానించాలని నిశ్చయించుకొన్నాడు తహసిల్దార్. అందుకే వచ్చిన కర్మచారితో ఇలా అన్నాడు.

"అతనే ఒకరి క్రింద దాసరి" ఆ దాసరికి క్రింద మరోదాసరా ! ఆ దాసరే వచ్చి మమ్మల్ని అడిగితే భరణం ఇస్తాం" అంటూ వెకిలిగా నవ్వాడు.

## రెడ్డి ప్రతిజ్ఞ

ఆ మాటలున్నవి ఉన్నట్లుగా విశ్వాసపాత్రుడైన ఆ కర్మచారి నరసింహారెడ్డికి చెప్పాడు. రెడ్డి ఆ అధికారి దుర్మదాంధుణ్ణి సంహరిస్తానని ప్రతిజ్ఞ చేశాడు. భారతీయుల స్వాతంత్ర్యాన్ని హరించి పిడికెడంత మంది అధికారం చలాయించడం ఎలా నిరోధించాలి అని మొదటి నుండి రెడ్డి ఆలోచిస్తూనే ఉన్నాడు. తన తాతగారు భరణానికి ఒప్పుకోవడంవల్ల కూడా మరీ చులకనైపోయాం అని ఆయన భావించారు. ఆ తహసిల్దారును సంహరించేవరకు భోజనం కూడా ముట్టనని ప్రతిజ్ఞ చేశాడు.

తాను చేసిన ఈ ప్రతిజ్ఞతో వాడు చావడం ఖాయం. కానీ ఆ తర్వాత బ్రిటీషు సైన్యం రంగంలోకి దిగుతుంది. దిగనీ ఎదిరిస్తాను. తాను ఈ పిచ్చిభరణం నుండి విముక్తి పొంది స్వేచ్ఛను పొందాలి. తనకు తన సంస్థాన ప్రజలకు స్వేచ్ఛ కావాలి. ఒకవేళ తాననుకొన్న విధంగా ఎవరిసాయం లభించకపోవచ్చు. అయినా ప్రజల్లో ఒక సంచలనం కలుగుతుంది. స్వాతంత్ర్యభావ బీజాలు నాటబడతాయి. తన తిరుగుబాటు వల్ల ప్రజల్లో ధైర్యం వస్తుంది.

*(సశేషం)*

**గడిచిన గతానికి, వచ్చే భవిష్యత్తుకు వారధివి ... జీవిత రథానికి సారథివి ... ఒడిదుడుకులుంటాయి ... ఒడుపుగా నడుపు బండిని.**

**అణకువ విజయానికి దారి**

# గౌరాంగ/చైతన్య మహాప్రభు

**ఆంగ్ల మూలం - స్వామి శివానంద** **అనువాదం - శ్రీవత్స**

ప్రియమైన పసిపాపల్లారా ! ఓం నమోనారాయణాయ,

శ్రీ జగన్నాథ్‌మిశ్రా, శచిదంపతులకు క్రీ.శ. ఫిబ్రవరి 4, 1486, పూర్ణిమ రోజు రాత్రి గౌరంగ జన్మించారు. వీరి జననం పశ్చిమ బెంగాల్‌లోని నవద్వీప్ జిల్లాలో జరిగింది. సంస్కృత భాషలోని అన్ని భాగాలలో ప్రావీణ్యత సంపాదించి అద్భుతమైన ప్రజ్ఞాపాటవాలను అభివృద్ధి చేసుకున్నారు. అయితే వారు సాధించిన అద్భుతమైన పాండిత్యంవల్ల కొంత గర్వం పెంచుకున్నారు.

1509లో గౌరంగ, శ్రీ ఈశ్వరపురిని కలిసి వారిని తన గురువుగా స్వీకరించారు. శ్రీకృష్ణ భగవానుని భక్తుడై పోయాడు. అతని గర్వం నశించిపోయింది. నిరంతరం "హరిబోల్, హరిబోల్" అని అంటూ వుండేవాడు. తన గురువును సమీపించి "అత్యంత గౌరవనీయులైన గురువుగారు, నా పై దయచూపండి. ఈ సంసారమనే ఊబినుండి నన్ను పైకిలాగండి. కృష్ణప్రేమ రసం అనే అమృతాన్ని సేవించనివ్వండి' అని ప్రార్థించాడు. అప్పుడు ఈశ్వరపురి అతనికి శ్రీకృష్ణభగవానుని దశాక్షర మంత్రాన్ని బోధించారు. గౌరంగుని హృదయంలో ఓ పూర్వరాగం ఉదయించింది.

నితయ్‌గా పిలువబడే నిత్యానంద జన్మతః ఒక బ్రాహ్మణుడు. అతడు పన్నెండు సంవత్సరాల వయస్సులోనే సన్యాస జీవనం ప్రారంభించారు. గౌరంగుడు అతన్ని తన ఇంటికి తీసుకెళ్ళాడు. వారు తరచుగా ఆధ్యాత్మిక ఊరేగింపులను నిర్వహించేవారు. ఆ ఊరేగింపులో వీరిద్దరి సాంగత్యంలో ఎందరో భక్తులు వీధుల్లో సంకీర్తనం చేస్తూ, సంతోషంగా గానం చేస్తూ నాట్యంచేస్తూ పరవశించి పోయేవారు. గౌరాంగ తన ఇరవై నాలుగవ ఏట స్వామి కేశవభారతి ద్వారా సన్యాస దీక్షను స్వీకరించి "కృష్ణచైతన్య" అనే నామాన్ని పొందారు.

చైతన్య, నితయ్ కలసి జగయ్, మథయ్ అనే దుర్మార్గులను, పాపాత్ములను సంస్కరించడానికి నిశ్చయించుకొని తీవ్రమైన ప్రయత్నం చేయడం ప్రారంభించారు. ఒక సంకీర్తన దళాన్ని వారు నివసించే స్థలానికి తీసుకెళ్ళారు. "ప్రియమైన సోదరులారా ! శ్రీకృష్ణుని

**తెలివైన వాడు తాను చేసే పనికి అవకాశం మీద ఆధారపడడు**

నామాన్ని స్మరించండి, శ్రీకృష్ణునికి సేవచేయండి. అతడే "పరమాత్మ" అని నితయ్ బోధించగా మథయ్ క్రోధంలో పగలిన మట్టి పాత్రను విసిరి మథయ్ తలపై పెద్ద గాయం చేశాడు. మరో మట్టి పాత్రను నితయ్ వైపు విసరడానికి ఉద్యుక్తుడు కాగానే జగయ్ అతని చేతులను పట్టుకొని "ఆగు మథయ్ ! సన్యాసులను చంపడంవల్ల నీకేమి ఒరుగుతుంది ? దీనివల్ల నీకు మంచి కలుగదు" అని వారించాడు.

ఆ క్షణంలోనే చైతన్య పరుగెత్తి జగయ్ మంచితనాన్ని కొనియాడుతూ అతణ్ణి కౌగిలించుకున్నాడు. ఆ స్పర్శతో జగయ్ పరవశానికి లోనయ్యాడు. మథయ్ కూడా చైతన్యకు పాదాక్రాంతుడయ్యాడు. "ఓ మహాత్మా ! నేను పాపిని. నన్ను దయదలచు" అంటూ వేడుకున్నాడు. నితయ్ వారిరువురినీ క్షమించాడు. తర్వాత వారిరువురూ గొప్ప సత్పురుషులయ్యారు.

చైతన్య ఎన్నో ధార్మిక క్షేత్రాలను దర్శించి చివరకు పూరిలో స్థిరపడ్డా. ప్రతి నిత్యం కీర్తనలు, ధార్మిక ప్రవచనాలు చేసేవాడు. ఒక సందర్భంలో పూరి రథయాత్రలో జగన్నాథ భగవానుని రథం ఎంత ప్రయత్నం చేసినా ముందుకు సాగలేదు. చైతన్య వచ్చి తన తలతో రథాన్ని త్రోయగానే రథం కదిలింది.

సార్వభౌముడు గొప్ప వేదాంతి. చైతన్య యువకుడనీ, కోరికలపై నియంత్రణ లేనివాడనీ, వేదాంత జ్ఞానం లేనివాడనీ, అతన్ని పరీక్షించడానికి ఒక శ్లోకాన్ని తొమ్మిది విధాలుగా వ్యాఖ్యానం చేశాడు. చైతన్య తన సంస్కృత భాష ప్రావీణ్యతను ప్రదర్శిస్తూ అదే శ్లోకాన్ని అరవై ఒక్క విధాలుగా వివరణ చేశాడు. సార్వభౌముడు శుష్కవేదాంతి. చైతన్య సార్వభౌముణ్ణి కౌగిలించుకున్నాడు. అతడు పారవశ్యంతో, దివ్యానందంతో చైతన్య పాదాలపై వ్రాలాడు. "ఓ మహాత్మా ! తర్కం నా హృదయాన్ని ఇనుములాగట్టి పరచింది. నాకు భక్తి లేదు. మీరు నన్ను కరిగించాడు. ఓ ప్రతిభామూర్తీ, మహనీయా ! నీక నా ప్రణామాలు'' అంటూ కీర్తించాడు.

వినయ విధేయతలు, కలిగి దైవభక్తిగల వ్యక్తి వాసుదేవుడు. అతడు కుష్ఠు వ్యాధితో బాధపడుతున్నాడు. అతను జగన్నాథ దేవాలయం పరిసరాల్లో నివసించేవాడు. ఆగమనం గురించి తెలుసుకున్న వాసుదేవుడు, అతణ్ణి దర్శించుకోవడానికి దేవాలయానికి వెళ్ళారు. అరగంట క్రితమే చైతన్య అక్కడి నుండి వెళ్ళిపోయారని తెలుసుకొని కుప్పకూలిపోయాడు "ఓ కృష్ణపరమాత్మా, నీవు నన్ను త్యజించావా ?" అంటూ ఆర్తితో దుఃఖించసాగాడు. అతని

***(మిగతా 32వ పేజీలో)***

**నిజాయితీతో ప్రయోజనకారివి అయినప్పుడే అధికారం రాణిస్తుంది**

భజన భారతి

# ఉన్నది ఒక్కటే

- అఖండానందగిరి స్వామి

పల్లవి॥ ఉన్నది ఒక్కటే ఆత్మరా - కన్నది జాడ్యమని
విన్నది మౌఢ్యమని - జాడ్యమౌఢ్య రహితమే నేనురా ... ॥ఉన్నది॥

1) చ॥ పుట్టినదంతా చచ్చి తీరురా ...
జన్మ మరణ రహితమే నేనురా ... ॥ఉన్నది॥

2) చ॥ దేహ మేదియైన దహన శీలిరా ...
శీర్యమే శరీరము జడమురా ... ॥ఉన్నది॥

3) చ॥ దివ్య భవ్య శరీరములు వేరురా ...
లీలా రూపములు ఆత్మ మహిమరా ... ॥ఉన్నది॥

4) చ॥ శక్తి లేని శివుడు నిర్గుణుండురా ...
సృష్టి స్థితులు ప్రాకృతములు తెలియరా ... ॥ఉన్నది॥

5) చ॥ అవతారముల అంతు తెలియరా ...
అంతులేని అవతారము ఆత్మరా ... ॥ఉన్నది॥

6) చ॥ ఆకలి దప్పులే లేని ఆత్మరా ...
అఖండానందము అదినేనురా ... ॥ఉన్నది॥

ఓం శాన్తి శాన్తి శ్శాన్తిః ఓమ్

✶

తమ వంతు పనిచేయకుండానే పూటాపూటా భోజనం పొందేవారు ... దొంగలు

# హనుమాన్ చాలీసా - 29

- అను, వ్యాఖ్య : ఆచార్య కసిరెడ్డి

**హిందీ : చారోఁయుగ పరతాప తుమ్హారా ।**
**హై పరసిద్ధ జగత ఉజియారా ॥**
**తెలుగు : నాల్గు యుగములలోన నీ శౌర్య దీప్తమ్ము**
**నీ కీర్తి శ్రీకాంతిలోకమున వ్యాప్తమ్ము.**

**భావం :** నీ మహాఘన ప్రతాపం నాలుగు యుగాలలో విస్తరించింది. నీ కీర్తి కాంతులు లోకమంతటా వ్యాపించి ఉన్నాయి.

**వ్యాఖ్య :** ఆంజనేయస్వామి అసామాన్యుడు. పరమశివుని అపరావతారం. అశోకవనాన్ని విధ్వంసంచేసి లంకలోని రాక్షసుల హడలగొట్టాడు. మాయలుచేసే రాక్షసులను అంతం చేశాడు. సర్వగ్రహదోషాలను తొలగించాడు. కపిసేన నాయకునిగా రావణ సైన్యాన్ని నాశనం చేశాడు. సీతాదేవి శోకాన్ని తొలగించాడు. సాగరాన్ని తరించాడు. లంకిణికి బుద్ధిచెప్పాడు. మైనాకుణ్ణి హడలగొట్టాడు. సురస మెప్పుపొందాడు. ఛాయాగ్రాహిక సింహికను సంహరించాడు. లక్ష్మణునికి సంజీవని ద్వారా ప్రాణదానం చేశాడు. అక్షకుమారుణ్ణి సంహరించాడు. శ్రీరాముడిచ్చిన ఉంగరాన్ని సీతమ్మకిచ్చాడు. సీతమ్మ చూడామణిని రామయ్యకిచ్చాడు. రామసుగ్రీవుల స్నేహకారకుడయ్యాడు. తూర్పుపడమర కొండలమీద కాళ్లు నిలిపి సూర్యుని ద్వారా నవ వ్యాకరణాలు నేర్చుకొన్నాడు. కుంభకర్ణ-రావణాసుర సంహారంలో శ్రీరామచంద్రునికి సహాయంగా నిలిచాడు. కాలనేమిని సంహరించాడు. శతకంఠ రాక్షసుని మదాన్ని అణచాడు. ఇంద్రజిత్తు బ్రహ్మాస్త్రానికి కట్టుబడి వెళ్లి రావణున్ని హెచ్చరించాడు. తోకకు చిచ్చు పెడితే లంకకే చిచ్చు పెట్టాడు. సీతారాములను హృదయంలో ప్రతిష్ఠించుకొని ఆరాధిస్తున్న గొప్పభక్తుడు.

మనోజవం గలవాడు ; మారుతతుల్యవేగుడు ; జితేంద్రియుడు ; బుద్ధిమత్తావరిష్ఠుడు; వాతాత్మజుడు ; వానరయూథముఖ్యుడు. శ్రీరామప్రభు భక్తుడు. అన్నిటిని మించి సీతారాముల పుత్రులు లవకుశలముందు పిల్లవాడైపోయిననాడు.

అటువంటి హనుమంతుడు చిరంజీవి. అందుకే నాలుగు యుగాల్లో ఉన్నాడు. ✶ లోకమంతటా ఆ ఆంజనేయస్వామి దివ్యకీర్తి వ్యాపించి ఉంది.

బుద్ధి వికాసానికి అనువైన చోట్లు పల్లెసీమలే. పట్టణాలు, నగరాలు కానే కాదు

(29 పేజి తరువాయి)

## గౌరాంగ/చైతన్య మహాప్రభు

వేదనను విన్న చైతన్య జగన్నాథ మందిరంవైపు పరుగెత్తి వాసుదేవును కౌగలించుకున్నాడు. ఒక కుష్ఠరోగిని దరి చేర్చుకున్నాడు. వాసుదేవుని కుష్ఠరోగం మటుమాయమై అతని శరీరం అందంగా, ఆరోగ్యంగా మారిపోయింది.

పండిత్ శ్రీ బాసుడు చైతన్య వారి భక్తుడు. అతని ఇంట్లోనే చైతన్య తన తొలి కీర్తన సమావేశాన్ని జరిపారు. ఒక రోజు రాత్రివేళ వారి గృహంలో సంకీర్తన కార్యక్రమం జరుగుతుంది. వారి పరిచారిక మెల్లగా ప్రవేశించి శ్రీ బాసును తనతో రావలసినదిగా సంజ్ఞ చేసింది. శ్రీ బాసుని ఒకే ఒక పుత్రుడు విరోచనాలతో బాధపడుతూ చావు బ్రతుకుల మధ్య ఉన్నాడు. శ్రీ బాసుడు తన భార్యతో "అతిగా దుఃఖించకు. మన భగవంతుని ఆనందానికి అవరోధం కలుగుతుంది. మన ఇంట్లో హరి కీర్తన జరుగుతున్న సమయంలో మన కుమారుడు మరణించడం అతని అదృష్టం" అంటూ ఆమెను ఓదార్చాడు. కొన్ని క్షణాల్లో ఆ పిల్లవాడు తుదిశ్వాస విడిచాడు. శ్రీ బాసుడు ఏ మాత్రం తొట్రుబాటు పడకుండా కీర్తనలో పాల్గొని ఆనందంగా చిందులు వేయసాగాడు. చైతన్య కీర్తనను ఆపి "ఏంటీ ! ఈ రోజు నేను ఆనందం పొందలేకపోతున్నాను. ఏమైనా ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడిందా?" అని అడిగాడు. "శ్రీ బాసుని కుమారుడు సుమారు ఆరు, ఏడు గంటల ముందు మరణించాడు" అని తెలిపాడు ఒక భక్తుడు. చైతన్య కళ్లనీళ్ళ పర్యంతం అయినాడు. "ఆ పిల్ల వానిని నా వద్దకు తీసుకురండి" అన్నాడు. చైతన్య ఆ బాలునితో 'నాతో మాట్లాడు' అని ఆదేశించాడు. ఆ పిల్లవాడు మాట్లాడుతూ "నేను ఉన్నతమైన అస్తిత్వాన్ని పొందడానికి ఈ శరీరాన్ని వదలి వేస్తున్నాను. ఓ భగవాన్ ! నా ఆత్మ నీ పవిత్రమైన పాదాలకు అతుక్కుపోవాలి" అంటూ అతని ప్రాణం మరోసారి అతని శరీరాన్ని వీడిపోయింది.

చైతన్య ఆరు హస్తాలతో తన దివ్యరూపాన్ని ప్రదర్శించారు. రెండు చేతుల్లో ధనుస్సు, బాణాలతో, రెండు చేతుల్లో వేణువును ఊదుతున్న దృశ్యంతో, మరో రెండు చేతుల్లో దండ, కమండలాలతో దర్శనమిచ్చారు. అది శ్రీరాముడు, శ్రీకృష్ణుల అభిన్న అవతారం అని తెలిపారు.

ఈ కలియుగంలో శ్రీకృష్ణపరమాత్మ నామగానమే ఆ పరమాత్మ పాదపద్మాలను చేరడానికి ఏకైక మార్గమనీ, సంకీర్తనం వైదిక తపస్సు అనీ దానివల్ల అన్ని పాపాలు నాశనమైపోతాయనీ హృదయం నిర్మలమై, భక్తి కలుగుతుందనీ, దివ్యనామం సర్వశక్తిమంతమనీ, ఏ సమయంలోనైనా నామ స్మరణ చేయవచ్చునీ సందేశాన్ని అందించారు. వారు జూన్ 14, 1533 నాడు చివరి శ్వాసను విడిచి ఆ పరమాత్మను చేరారు. ✶

**మన భాషే మన ప్రతిబింబం**

# జీవుడా మేలుకో!

- బ్రహ్మలీన శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామి

1) దృశ్యవస్తువు నమ్ముకొనకన్నా
కనుపించువస్తువు, కాలమందున లీనమగునన్నా
దృశ్యమందున మనసునుంచక
దృక్స్వరూపమె శాశ్వతంబని
ఎంచి మదిలో ఆత్మధ్యానము
చేయువానికి పరమసుఖము.
తత్త్వసారము తెలిసికోరన్నా
సద్గురుని చెంత, నిజము గనుగొని లాభమొందన్నా!

ఈ జగత్తునందు రెండు వస్తువులు కలవు. అవి దృక్కు, దృశ్యము; ఆత్మ, అనాత్మ; క్షేత్రజ్ఞుడు, క్షేత్రము; మొదటిది శాశ్వతవస్తువు, రెండవది అశాశ్వతము, పరిణామశీలము, నాశవంతము అయియున్నది. కావున వివేకవంతుడైనవాడు శాశ్వతమగు, దృక్స్వరూపమైన ఆత్మనే ఆశ్రయించవలెనుగాని, క్షణభంగురములగు దృశ్యవస్తువులను గాదు. పంచ మహాభూతములు, అహంకారములు, బుద్ధి,. అవ్యక్తము, మనస్సు, ఇంద్రియములు, విషయార్థములు, రాగద్వేషము, దేహము, ధన భార్యాపుత్ర బంధుమిత్రాదులు - ఇవన్నియును దృశ్యస్వరూపములే. క్షేత్రమునకు సంబంధించినవే. కాలమునకు, నాశమునకు లోబడియున్న ఈ వస్తువులు మనుజునకు పూర్ణశాంతినిగాని, దుఃఖనివృత్తిగాని, జన్మరాహిత్యమునుగాన ఒసంగజాలవు. మనస్సునందు దృశ్యసంస్కారములకు, లౌకిక వాసనలకు ఏ మాత్రము చోటివ్వక, నిత్యసత్యమగు ఆత్మవస్తువును గురించి ఏ విజ్ఞుడు ధ్యాన, విచారణాదులను సలుపునో అతడే సంపూర్ణశాంతిని, జన్మరాహిత్యమును, మోక్షమును బడయును. తక్కినవారు కర్మచక్రమున, సంసారచక్రమున తగుల్కొని జననమరణాది దుఃఖములను పొందుచునేయుందురు.

ఓ జీవుడా! మేలుకో. సద్గురుని దివ్యసాన్నిధ్యమున యథార్థమును, తత్త్వ రహస్యమును గ్రహించు. దృశ్యపదార్థములను విశ్వసించకు. నాశశీలములగు క్షేత్రపదార్థముల యెడల

**జీవితంలో ఎదురుదెబ్బలు తగిలినప్పుడే మనం నేర్చుకోగలుగుతాం**

వైరాగ్యము పెంపొందించుకో, శాశ్వతమగు స్వస్వరూపాత్మ ధ్యానము, విచారణ సలిపి భవసాగరము నుండి విముక్తుడవుకా, క్షేత్రజ్ఞుడగు ఆత్మను తెలుసుకో, పరమశాంతిని అనుభవించు.

**2. బింబసుఖమును కోరుకొనుమన్నా**
**ప్రతిబింబసుఖము, ఎంతయైనను విలువలేదన్నా**
**అర్ధమందలి చంద్రబింబము**
**ఎంతో చక్కగ గోచరించిన**
**దానికై పరుగిెత్తువాడు**
**బాలుదేయని మది నెఱుంగుము.**
**తత్త్వసారము తెలిసికోరన్నా**
**సద్గురుని చెంత, నిజము గనుగొని లాభమొందన్నా !**

ప్రాపంచిక సౌఖ్యములు ప్రతిబింబ సుఖముల వంటివి, దుఃఖ మిశ్రితములు, క్షణికములు, మరియు అంతమున అవి మనుజునకు బాధనే, అశాంతినే కలుగ జేయును. కాని ఆత్మానందము బింబసుఖమువంటిది. వాస్తవమైనది, శాశ్వతము, స్వాత్మ సుఖమును ఆస్వాదించిన మనుజుడు అల్పములగు లౌకిక సుఖములకై పరుగిడడు. ప్రశాంత మానసుడై, స్వస్వరూపాత్మయందే స్థితిని బడసినవాడై సంసార దుఃఖముల నేమాత్రము పొందక ఆత్మస్వరూపుడై చెన్నొందును. ఒకవేళ ఎవడైనను ఆపాత రమనీయములగు దృశ్యసుఖములకూ అఱ్ఱులు చాచినచో అతడు అవివేకియే, బాలుడే అని తలంపబడును. క్షణిక సౌఖ్యముల కొరకే అతడు ధనార్జన గావించుచు, అమూల్యమగు నరజన్మను వృథాచేయుచుండును. విజ్ఞుడైన వాడు ప్రతిబింబ రూపములగు ప్రాపంచిక సుఖములకొరకై ప్రాకులాడక, బింబ రూపమగు స్వాత్మసుఖముకొరకే ఇంద్రియ నిగ్రహము, మనోజయములను సంపాదించి సఫలీకృతమగును.

ఓ జీవుడా ! మోహనిద్రనుండి మేల్కాంచు. గురుమహాత్ముని సేవించు. వారి బోధల నాలకించు. ప్రతిబింబ సౌఖ్యాలకై, నశ్వర సుఖములకై జన్మను వృథాపరచకు. బింబరూపమై, నిత్యమై, అనంతానంద ప్రదమైనట్టి బ్రహ్మానందము కొరకే, ఆత్మసుఖము కొరకే సాధన గావించి కృతార్థుడవు కా.

✶

**జీవితం సేవ కోసం - భోగించడానికి కాదు**

విశేష భారతి

# మార్గశీర్ష (మార్‌గళి) మాసము యొక్క విశేషములు

**- హేమలతా బాలసుబ్రహ్మణ్యమ్**

మానవులకు 30 ఘడియలు ఒక రాత్రి దేవమానము ప్రకారము మన యొక్క ఒక దినము దేవలోకములో 180 రోజులు ఒక పగలు, 180 రోజులు ఒక రాత్రి, స్వర్గలోకము మేరు శిఖరములోనున్నది. అనగా భూమి యొక్క ఉత్తర ధృవమునకు పై (నేరుగా) మహామేరువు కలదు. ఒకడు ఉత్తర ధ్రువములో అనగా టండ్రా ప్రాంతము. ఎస్కిమోలు, స్లెడ్జీబండి, ధృవపుజంకలు వుండే ప్రాంతములో "అరోరా" అని చెప్పబడే వెలుగు 6 నెలలకొక సారి కనపడితే అతనికి 6 మాసములు పగలు అలాగే 6 మాసములు రాత్రిగా ఈ ప్రపంచములో కనపడును. అక్కడున్న వారికి సూర్యుడే వారిని ప్రదక్షిణముచేసినట్లు తోచును. ఈ విషయమును ధ్రువీకరించుటకు అనగా ఉత్తర ధ్రువమే, ఉత్తరమేరువు యొక్క స్థానము అను దానికి ఈ క్రింది శృతివాక్యము ప్రమాణము :-

"సర్వేషాం ఏవ వర్షాణాం మేరు ఉత్తరతః స్థితః" ఇతి. అనగా భూలోకములో నున్నటువంటి "భారత వర్షము" మొదలుగాగల (ఇలావృతము, భద్రాశ్వము హరివర్షము, కేతు మూలము, రమ్యకము, హిరణ్మయము, ఉత్తరకురు కింపురుష వర్షము భారతవర్షము) వర్షములకు ఉత్తరమున మహామేరువు కలదు.

అందువలననే రుద్రాక్ష జపమాలయందు 108 రుద్రాక్షలే కాకండ వేరుగా ఒక పెద్ద రుద్రాక్ష కలదు. దానికి "మేరువు" అని పేరు.

అదే విధముగా గోళాకారముగా నున్న ఈ భూలోకము యొక్క ఉత్తర ధృవపై భాగములో దివ్యదృష్టికి, గోచరమగు పర్వతమే మహామేరు పర్వతము. ఆ మహామేరు పర్వత శిఖరములోనే దేవలోకము కలదు. ఆ దేవలోకములో వసించే వారికి మనయొక్క ఆరు మాసములు (తమిళ మాసములైన) "తైమాసము మొదలుకొని, ఆని అనేమాస". పర్యంతము వఱకు రాత్రియగును. మార్గశిరము పూర్తికాగానే ఉత్తరాయణము ప్రారంభమగును. అప్పుడే

వెండి, బంగారం నాణేలు కాదు. ఆరోగ్యమే అసలైన సంపద

దేవలోకములో "పగలు" ప్రారంభమగును. అదే వారికి ఉషత్కాలము (అనగా మన కాలమాన ప్రకారము ఉదయము 2 గం॥ నుండి 3 గం॥ వరకు ఉషోదయమనియ 3 గం॥ నుండి 4 గం॥ వరకు అరుణోదయమనియు, 4 గం॥ నుండి 5 గం॥ వరకు సూర్యోదయమనియందురు). అప్పుడాదేవతలందరు భగవంతుని సన్నిధిలో సుప్రభాతాలతో (తమిళ భాషలో తిరుపళ్లి ఎళుచ్చి) మేలు కొలుపుచేసి నైవేద్యారాధనలు గావించి, ఆ దివ్యమూర్తిని దర్శించెదరు.

ఇక రెండవదిగా "ఆరుద్ర" (తమిళంలో తిరువాదిరై) నక్షత్ర విశేషము – వేదములలో ఒక్కొక్క నక్షత్రమునకు ఒక్కొక్క దేవత చెప్పబడినది. ఉదా:– అనురాధ నక్షత్రమునకు "మిత్రుడు" అని చెప్పబడే సూర్యుడు దేవతగా చెప్పబడినాడు. అలాగే "ఆరుద్ర" నక్షత్రమునకు "రుద్రు"డనే ఈశ్వరుడు దేవతగా చెప్పబడుచున్నాడు. ఈ మార్గశీర్షములోని మృగశీర్ష (మృగశిరా) నక్షత్రములో వచ్చే "పౌర్ణమి" దాని తరువాత వచ్చే ఆరుద్ర నక్షత్రములోనే సంపూర్ణమగును. అనగా శివుని యొక్క నక్షత్రమైన "ఆరుద్ర" నక్షత్రము పౌర్ణమీ చంద్రునితో కలిసినప్పుడు దేవ, మానుష, కాలమాన ప్రకారము ఉషత్కాలములోనే జరుగును. అలా కలియుటయే ఆరుద్రా దర్శనమని చెప్పబడును. అదే మార్గశీర్షము. ఆరుద్ర (ఆర్ద్రము) అను శబ్దమునకు తడిసిన అని అర్థము. ఈ విషయమును ఈ సంస్కృత వాక్యము ఇలా తెలుపుచున్నది.

**ఆలంకారప్రియః విష్ణుః అభిషేక ప్రియః శివః ।** అనగా శ్రీ మహావిష్ణువు సర్వదా అలంకారప్రియుడు ; ఈశ్వరుడు సర్వదా తీర్థాదులతో అభిషిక్తుడై వుండడమే ఆయనకు యిష్టము.

## ఆరుద్రా దర్శన విశేషము

ఒకప్పుడు పట్టిణత్తార్ అను శివభక్తుడు ఈశ్వర సేవలో సంతుష్టుడై యుండి చివరకు, సన్యసించగా ఆయన దగ్గర పనిచేసిన "శేందన్" అను నతడు కట్టెలమ్ముకొని జీవించుచుండగా ఒకనాడు ఈశ్వరుడు అతని భక్తిని లోకవిదితము చేయవలెనను కొని అతని ఇంటికి అతిథిగా వచ్చెను. అప్పుడు శేందన్ భార్య ఇంట్లో వున్న బియ్యపు పిండిని బెల్లమును కలిపి "సంగటి" (కళి) గాను, అదే విధముగా ఇంట్లోనున్న కొన్ని కొన్ని కూరగాయలన్నింటిని కలపి "తాళకము (ఏడు కూరగాయల ముక్కల కలయికతో క్యూట్టు) గాను చేసి, ఆ అతిథికి వడ్డించెను. ఆయన కూడ తృప్తిగా భుజించి దారి బత్తెముగా శేందన్ వద్ద కొన్ని రూప్యకములను అడిగి తీసుకొని వెళ్ళిపోయెను.

మరుసటి రోజు దేవాలయములోని సన్నిధి యంతయు సంగటి తాలకములతో చెల్లా చెదరుగా నుండగా అర్చకులు భీతిల్లి ఆ సంగటి తాలకములు ఎక్కడెక్కడ చిందెనో

**నిన్నునీవు కనుగొనడానికి మార్గం ఇతరుల సేవలో నిన్ను నీవు మరచిపోవడమే**

దానిననుసరించి వెళ్ళగా చివరకు ఆ మార్గము "శేందన్" ఇంటివద్ద ఆగెను. అప్పుడా అర్చకులు పురవాసులందరును అతని భక్తిని తెలుసుకొని పులకాంకితులైరి. "దర్శనాత్ – అభ్రదసి" అన్నట్లు ఆ రోజు మొదలుకొని సర్వశివాలయములందును దీనినే నివేదనము చేయుదురు. ఈ విధముగా మనస్సు ఆర్ద్రమై (తడిసి) కరగుటయే భక్తి. అలా ఆర్ద్రమగుట వలననే తాపానికి (వేడికి) శాంతి కలుగును. అనగా పూర్ణచంద్రుని గాంచుట వలన నేత్రములకు శాంతి ; ఉషత్కాలమే శరీర తాపమునకు శాంతి ; పరమశివుడే హృదయ తాపమునకు శాంతి. అటువంటి మహాదేవుడు తాపముతో పూర్ణమైయున్న మన హృదయములో వశించుచున్నందువలన మన అందరి తాపములను ఆయన భరించుచున్నాడు.

ఆయన ఎలా మన అందరి తాపములను భరించుచున్నాడు ? ఈ ప్రశ్నకిలా సమాధానము :– ఆయన ఆ తాపోపశమనమును చేయుట కొఱకు శిరమునందు ఒక ప్రక్క అతి శీతలమైన గంగను మరియొక ప్రక్క అమృతాంశుడైన చంద్రుని ధరించి యున్నాడు. ఇవిగాక సర్వదా గంగా జలముతో ఆర్ద్రమైనందువలన ఎండనటువంటి జర(డ)లు, ఒక ప్రక్క శరీరమంతయు చల్లనైనటువంటి నాగాభరణములు ఆయనకు ఎడమ ప్రక్క, హిమవత్పుత్రికయైన హైమవతి, ఇవిగాకుండ ఆ సమయమున నెలయో మార్గశిరము కాలమో ఉషత్కాలము దీనినంతటిని మించిన ఆ పాదమస్తకము చల్లని చందనాభిషేకము. వీటన్నింటి వలన ఆ మహాదేవుడు మన అందరి తాపములను భరించుతూ తనకు తానే ఉపశమనము గావించుకొనుచున్నాడు.

✶

శుభమస్తు

**భోగయుతమైన జీవితం - రోగమయం**
**యోగయుతమైన జీవితం - శాంతిదాయకం**
**త్యాగమయమైన జీవితం - అమృత తుల్యం**
**జ్ఞానమయమైన జీవితం - మోక్షదాయకం**

✶ ✶ ✶

**తిన్నది పెంటపాలు, శరీరం పంచభూతాల పాలు,**
**దాచుకొన్నది దాయాదుల పాలు, కర్మఫలమైన పాపపుణ్యాలు**
**నీ పాలు – ఓ జీవా తాపత్రయం దేనికోసం?**

భార్యభర్తకు కట్టుబానిస కాదు – చెలికత్తె, సహధర్మచారిణి, భాగస్వామిని

# సిద్ధాంత త్రయం

- అప్పరుసు విజయరామరావు

## 1) అద్వైత ప్రవక్త - ఆదిశంకరులు

భారతీయ చింతనలోనే కాదు, ప్రపంచ తత్త్వవివేచనలోనే శంకరులది అద్వితీయ స్థానం. అతని మేధాశక్తి నిరుపమానం. మహాతాత్త్వికుడే కాదు, ఆయన మహాతార్కికుడు కూడా. కేవలం తర్కబలంతో ఆయన తన కాలంలోని అనేక విమతాలను, కుమతాలను తుత్తునియలుగా ఖండించి అద్వైత మత స్థాపన చేసిన ప్రతిభాశాలి. ఆయన తరువాత అనేక మతాలు వచ్చి ప్రజాబాహుళ్యానికి అంగీకార్యాలయినా, తాత్త్విక దృష్టి నుంచి అవన్నీ శంకరాద్వైతంతో సరితూగలేనివే. ఈ నాటికీ మేధావి వర్గాలలో అద్వైతానిదే అగ్రస్థానం. పాశ్చాత్యులకు సైతం భారతీయ చింతన అంటే జ్ఞాపకం వచ్చేది అద్వైతమే.

శంకరులు క్రీస్తుశకం 788లో జన్మించి 820లో నిర్యాణం చెందారని ఎక్కువ మంది పరిశోధనలకు అంగీకరించారు. ఆయన తండ్రి శివగురుడు. తల్లి ఆర్యాంబ. వారిది నంబూద్రి బ్రాహ్మణ వంశం. నేటి మలబారులోని కాలడి గ్రామం ఆయన జన్మస్థలం. ఎనిమిదేళ్ళకే శంకరులు వేదవాఙ్మయం, తర్కం, సాంఖ్యం, యోగం, మీమాంసలాంటి శాస్త్రాన్ని ఆపోశనం పట్టాడు. సంసారాన్ని సాగరంగా, అరిషడ్వర్గం అందులో తిరుగాడే మొసలిగా భావిస్తే, మానసికంగా అన్ని లౌకిక బంధాలను వదలుకోవడంవల్ల సంసార విముక్తి చెందవచ్చునని ఆయన బాల్యంలో సంభవించిన మకర గ్రహణ సంఘటన తెలుపుతుంది.

ఆదిశంకరులకు ముందే అద్వైతం ఉన్నది. కాని దానికి బహుళ ప్రాచుర్యాన్నీ ప్రశస్తిని తెచ్చిన ఘనత శంకరులదే. అజ్ఞానంవల్ల అవివేకం, అవివేకం వల్ల అభిమానం, అభిమానం వల్ల రాగాదులు, రాగాదులవల్ల కర్మలు, కర్మలవల్ల శరీర ధారణ, శరీరధారణవల్ల దుఃఖం కలుగుతుందని శంకరుల భావన. అందుచేత దుఃఖానికి అజ్ఞానమే కారణం. శరీరధారణని నివారించినప్పుడు దుఃఖ నివారణ ఔతుంది. కర్మ నివృత్తివల్ల శరీరధారణని నివారించవచ్చు.

బుద్ధి హృదయానికి దాసిగా మెలగాలి

రాగాదులను విసర్జిస్తే కర్మనివృత్తి కలుగుతుంది. అభిమానాన్ని త్యజిస్తే రాగాది నివృత్తి లభిస్తుంది. అవివేకాన్ని పోగొట్టుకుంటే అభిమానం వదులుతుంది. అజ్ఞానాన్ని నశింపచేసుకుంటే అవివేకం పోతుంది. జ్ఞానోదయంవలన అజ్ఞానం నశిస్తుంది. ఏది జ్ఞానం ? ఆత్మనాత్మ వివేకమే జ్ఞానం. ఇది ఆత్మ కాదు, అది ఆత్మ అని వివేచించుకుంటూ అనాత్మను పరిహరించి ఆత్మ, లేదా బ్రహ్మ సాక్షాత్కారం పొందడమే జ్ఞానం. దానివల్ల అజ్ఞానం నశిస్తుంది. తత్ఫలితంగా దుఃఖనివృత్తి జరుగుతుంది. దీని వివరణే శంకరాద్వైతం. ఆయన అద్వైత తత్వమంతా – **'బ్రహ్మ సత్యమ్, జగన్మిథ్యా, జీవోబ్రహ్మైవ నాపరః'** అనే సూత్రంలో నిక్షిప్తమై ఉంది. (బ్రహ్మ ఒక్కటే సత్యం. జగత్తు అంతా మిథ్య. ఈ జీవుడే ఆ బ్రహ్మం. రెండూ వేరు కాదు). ద్వైతం (రెండు) కానిది అద్వైతం. అంటే అభేదం. భేదనిరసనమే అద్వైత హృదయం. మాయవాదం శంకరాద్వైతంలో ప్రధానభాగం. ఈ జగత్తు మాయ. మాయకు కారణం అవిద్య. అవిద్య అంటే అజ్ఞానం. జ్ఞానోదయం కాగానే అజ్ఞానం, అవిద్య, మాయ సూర్యకాంతికి పొగమంచు తెరలు తెరలి పోయినట్లు మాయమైపోతాయి. మాయ అనే దాన్ని ఇదమిత్థమని నిర్వచించలేము. వుందీ, లేదని చెప్పలేం (సదసద్భ్యామనిర్వచనీయమ్). చీకట్లో తాడుని పాముని భ్రమిస్తాము. వెలుతురు రాగానే అది తాడని తెలుస్తుంది. జగత్తు కూడా అలాంటి రజ్జు సర్పభ్రాంతి. నిజంగా తాడు అయిన వస్తువు కొన్ని క్షణాల పాటు నిజంగా పాములాగా అనిపించింది. అదే మాయ. జగత్తు కూడా పాములాంటిదే. మనం అజ్ఞానం అనే చీకటిలో ఉన్నంతకాలం జగత్తు నిజంగా వున్నట్టే కనిపిస్తుంది. అది మన ఇంద్రియాలూ, మనస్సు కల్పిస్తున్న భ్రమ అని తెలియగానే జగన్మిథ్యాత్వం అంతరిస్తుంది. ఇక్కడ రజ్జువు మీద సర్పం అధ్యారోపితం ఐంది. అంతే తప్ప ఆ కాస్సేపు తాడు పాముగా మారడం జరగలేదు. తాడు తాడుగా వుండగానే పాముగా కనబడ్డం మాత్రమే జరిగింది. అంటే తాడుపై పామును మన మనస్సు ఎక్కించిందన్నమాట. దాన్నే శంకరులు అధ్యారోపం, అధ్యాస అన్నారు.

జగత్తు విషయంలో కూడా అధ్యారోపం జరుగుతున్నది. దేనిపైన ? బ్రహ్మంపైన. ఉన్నది ఒక్కటే. అది బ్రహ్మం. **'సర్వం ఖల్విదం బ్రహ్మ'** అని ఉపనిషద్వాక్యం. కాని మానవుడు మాయా వరణంలో చిక్కుకొని కొట్టు కున్నంతకాలం బ్రహ్మం మీద జగత్తును అధ్యారోపిస్తున్నాడు. అంటే బ్రహ్మం–బ్రహ్మంలాగానే వుంటున్నది. దానిలో మార్పులేదు. కాని, అజ్ఞానంవల్ల అది జగత్తుగా కనిపిస్తున్నది. ఎప్పుడైతే మానవుడికి బ్రహ్మజ్ఞానోదయం అవుతుందో అప్పుడు జగత్తు మాయమై సర్వం ఖలు ఇదంబ్రహ్మ అవుతుంది. నిజంగా బ్రహ్మ పదార్థంగా అయినది మన అజ్ఞానంచేత జగత్పదార్థంగా అవభాసిస్తున్నది. ఈ సిద్ధాంతానికే వివర్తవాదం అని

ఈ ప్రపంచం మనిషి అవసరాలను తీర్చగలదు గానీ కోర్కెలను ఎప్పటికీ తీర్చలేదు

పేరు. దీనికి మరి రెండు ఉదాహరణలు – శుక్తిరజత భ్రాంతి (ముత్యపు చిప్పను చూసి వెండిగా భ్రమించడం), ఎండమావులు. ఈ బాహ్యప్రపంచం స్వప్నంలాంటిది. దానికి వ్యావహారిక సత్తా వున్నది. బ్రహ్మజ్ఞానం లభించేంతవరకు జగత్తు నిజంగా వున్నట్టే కనిపిస్తుంది. తరువాత దాని మిథ్యాత్వం అనుభవంలోకి వస్తుంది. రజ్జు సర్పభ్రాంతి,కలలు, ఇంద్రజాలం– ఇవన్నీ వ్యక్తిగత భ్రాంతులు. ఒక వ్యక్తి తనకు జ్ఞానోదయం కాగానే ప్రపంచాన్ని మాయగా గుర్తించి, ఆ మాయా ప్రభావం నుండి బయటపడినా, ఇతరులకు ఆ మాయ కొనసాగుతుంది. ఇది వ్యావహారిక సత్యం. ఇక పారమార్థిక సత్యం అంటే బ్రహ్మం ఒక్కటే సత్యం. మరొకటి లేదు. తక్కినదంతా మిథ్య. సర్వకాల సర్వావస్థలలోనూ, దేన్ని కాదనడానికి, లేదనడానికి, ఖండించడానికి, స్థలకాలాలకు పరిమితం చేయడానికి వీలులేదో, ఏది నిరపేక్షమో, అప్రమేయమో, స్వతంత్రమో, నిత్యమో అదే సత్యం. ఈ నిర్వచనానికి బాహ్యజగత్తు నిలవదు. మనకట్టెదుట కనిపించే ఈ వస్తువులు ఒకప్పుడు లేవు. కొంతకాలం గడుస్తే వుండవు. అవి మధ్యలో వచ్చి మధ్యలోపోతాయి. అవి త్రికాలాలచేత బాధితాలు. అవి అనిత్యమైనవి. సత్యం కావడానికి వీలులేదు. అవి నిరంతరం మార్పు చెందుతున్నాయి. అవి ఒక క్షణంలో ఉన్నట్టు మరోక్షణంలో ఉండవు. అవన్నీ తమంతట తాము స్వతంత్రంగా, నిరపేక్షంగా, అప్రమేయంగా లేవు. అవి తమ ఉనికి మన ఇంద్రియాలపైన, మనస్సుపైన ఆధారపడి వున్నాయి. జ్ఞానేంద్రియాలూ, అంతరింద్రియమైన మనస్సు లేకపోతే, మనం తెలుసుకుంటున్న పాంచభౌతికమైన ప్రపంచంలేదు. ప్రపంచాన్ని కల్పించి అది ఉన్నట్టు భ్రమ కలిగిస్తున్నది మనస్సే.

**స్వప్నే యథా నిర్విషయేసి సంసృతిం సూతే మనఃస్వస్థితవాసనాబలాత్ ।**
**తథైవ జాగ్రత్యపి పూరుషస్య సర్వం మనః కల్పయతే స్వశక్త్యా ॥**

(మహావాక్య దర్పణం – 59)

“ఎలాగైతే ఏ విషయాలూ లేకపోయినప్పటికీ, స్వప్నంలో మనస్సు తన వాసనా (సంస్కార) బలంచేత ప్రపంచాన్ని కల్పిస్తున్నదో, అలాగే మానవుడు జాగ్రదవస్థలో ఉన్నప్పుడు కూడా ఆ మనస్సే స్వశక్తిచేత సర్వాన్ని కల్పిస్తున్నది”.

జాగ్రదవస్థలో జ్ఞానేంద్రియాలు, మనస్సు పనిచేస్తూ వుంటాయి కనుక బాహ్యజగత్తు గోచరిస్తుంది. అప్పుడు బాహ్య జగత్తు అదృశ్యమౌతుంది. కాని, మెలకువగా ఉన్న సమయంలో తాను బాహ్యప్రపంచంలో చూసిన వస్తువులను, విషయాలనే అవి ప్రత్యక్షంగా లేకపోయినా,

ఎంత గొప్పగా జీవించావో నీ చేతలు చెప్పాలి. ఎంత గొప్పగా మరణించావో పరులు చెప్పాలి

మనస్సు తిరిగి కల్పిస్తుంది. ఇక గాఢ నిద్రలో మనస్సు కూడా నిద్రిస్తుంది. అప్పుడు మనస్సు కూడా పనిచేయదు. బాహ్యప్రపంచం స్పృహ, జ్ఞానం ఏ మాత్రం వుండవు. అందుచేత మనస్సే జాగ్రదవస్థలో కూడా బాహ్య జగత్తును స్వశక్తిచేత కల్పిస్తున్నదన్నమాట. అంతే తప్ప బాహ్య జగత్తు నిజంగా లేదు. నిజానికి ఇంద్రియాలూ, మనస్సూ కూడా మాయావరణంలోనివే అవి కూడా అనిత్యం. అసత్యం. వాటికి స్వతంత్ర సత్తాలేదు. అసలు స్వతంత్ర సత్తా అంటే ఏమిటి ?

ఏది తన ఉనికికి మరో దానిపై ఆధారపడి ఉండదో అది స్వతంత్ర సత్తా. అదే కేవల సత్యం. ఈ నిర్వచనానికి కట్టుబడేది ఆత్మ ఒక్కటే. ఆత్మ అంటే 'నేను' అనే శుద్ధ చైతన్యం. ప్రపంచంలో దేని ఉనికినైనా శంకించవచ్చు గాని, 'నేను' అనే చైతన్యాన్ని శంకించడానికి వీలులేదు. తాను లేనని చివరికి పిచ్చివాడు కూడా చెప్పడు. ప్రపంచంలో ఏ వస్తువైనా మార్పు చెందతుంది కాని ఈ చైతన్యం అనేది మార్పు చెందదు. శరీరం పెరుగుతూ వుంటే మన కర్మేంద్రియాలూ, జ్ఞానేంద్రియాలూ, మనస్సు మార్పు చెందుతాయి. అన్ని భిన్న దశలోలోనూ మార్పు చెందనిది 'నేను' అనే చైతన్యం ఒక్కటే. అన్ని మార్పులకు అది అధిష్ఠానం. జాగ్రదవస్థలో అది 'విశ్వ' సంజ్ఞతో అన్నిటికి వెనుక ఉంటుంది. ఇంద్రియాలు, మనస్సు అన్నీ దాని ఆజ్ఞకు లోబడి పరిచేస్తాయి. బాహ్యప్రపంచాన్ని గ్రహిస్తాయి. స్వప్నావస్థలో ఆత్మ- 'తైజస' అనే సంజ్ఞతో మనస్సుచేత పనిచేయిస్తుంది. ఆ స్థితిలో ఇంద్రియాలన్నిటిని మనసు ద్వారా ఉపసంహరిస్తుంది. సుషుప్తి (సు+సుప్తి=గాఢనిద్ర) అవస్థలో మనస్సు, ఇంద్రియాలను గురించిన స్పృహ ఏ మాత్రం ఉండదు. ఆత్మ మాత్రం 'ప్రాజ్ఞుడు' అనే రూపంలో మేలుకొని ఉంటుంది. సుషుప్తిలో ఏ బాహ్యానుభవం, మానసికానుభవం ఉండవు. ఆత్మానుభవం ఒక్కటే వుంటుంది. ఆత్మ అంటే ఆనందం. అందుకే గాఢ నిద్ర నుండి మేల్కొనగానే 'అబ్బ ఎంత హాయినా నిద్రపోయాను' అని ఆనందం అనుభవిస్తాడు జీవుడు. అంటే బాహ్య మానసిక జగత్తు అదృశ్యమైనపుడు, ఏ భౌతిక, మానసిక అనుభవం లేని స్థితిలో ఆత్మ కేవలానంద అనుభవాన్ని పొందుతుందన్నమాట. ***(సశేషం)***

**ఆసరా కోసం వచ్చి అవసరం తీర్చుకుని మర్చిపోయిన వాళ్ళు మృగాళ్ళతో సమానం (స్వానుభవం).**

**లేని గొప్పదనం ఉందని చెబితే, ఉన్న గొప్పదనం కాస్తా ఊడిపోతుంది**

# శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రం

*(గత సంచిక తరువాయి)*

సంకలనకర్త : శ్రీ సంకేపల్లి రాజమల్లారెడ్డి నామార్థం : ఆచార్య కసిరెడ్డి

**సుభుజో దుర్ధరో వాగ్మీ మహేంద్ర వసుదో వసుః ।**
**నైక రూపో బృహద్రూపః శిపివిష్టః ప్రకాశనః ॥ (29)**

**265) సుభుజః –** జగద్రక్షణ చేయడానికి మంచి భుజాలున్నవాడు

**266) దుర్ధరః –** ఎవరూ ఆయనను ధరించలేరు. దుఃఖంలో ఉన్నవారు కూడా ధరించడానికి శక్యుడు కాడు

**267) వాగ్మీః –** పూజ్య వాక్కున్నవాడు; వేద రూప వాగ్మి

**268) మహేంద్ర –** ఉన్నతుడైన ఇంద్రుడు; ఇంద్రులకే ఇంద్రుడు

**269) వసుదః –** వసు అంటే ధనం; ధనం ఇచ్చేవాడు

**270) వసుః –** ఇచ్చే ఆ 'వసుః' కూడా ఆయనే అన్నమాట

**271) నైకరూపః –** ఒక రూపంతో కాదు బహురూపుడు ఉన్నవాడు

**272) బృహద్రూపః –** అతి పెద్దదయిన వరాహాది రూపాలు ధరించినవాడు

**273) శిపివిష్టః –** యజ్ఞ పశువును శిపి అంటారు. యజ్ఞం అనే రూపంతో నారాయణుడే ఆ పశువులో ప్రవేశిస్తాడు.

**274) ప్రకాశనః –** అన్నిటిని తానే ప్రకాశింపజేసే శీలమున్నవాడు

**ఓజస్తేజో ద్యుతి ధరః ప్రకాశాత్మా ప్రతాపనః ।**
**ఋద్ధః స్పష్టాక్షరో మంత్రః చంద్రాంశుర్భా స్కరద్యుతిః ॥ (30)**

**275) ఓజస్తేజోద్యుతిధరః –** ఓజస్సును (ప్రాణం) తేజస్సును, శౌర్యాన్ని, ద్యుతిని (ప్రకాశాన్ని) ధరించేవాడు.

**276) ప్రకాశాత్మాః –** ప్రకాశమే స్వరూపంగా ఉన్న ఆత్మ కలవాడు

**277) ప్రతాపన –** సూర్యాది విభూతులతో విశ్వాన్ని తపింపజేసేవాడు

**తనకు తానే తృప్తిపడే మానవుడు ఇక ఎదగడు**

278) **ఋద్ధః –** అన్నీ సమృద్ధిగా ఉన్నవాడు

279) **స్పష్టాక్షరః –** స్పష్టాక్షరమైన ఓం కారమే తన నామంగా ఉన్నవాడు

280) **చంద్రాంశుః –** చంద్రాంశువు వలె (వెన్నెల వలె) ఆహ్లాదాన్ని కలిగించేవాడు

281) **భాస్కరద్యుతిః –** సూర్య ప్రకాశంతో సమానమైన ధర్మమున్న వాడు

**అమృతాంశూద్భవో భానుః శశిబిందు స్సురేశ్వరః ।**
**ఔషదం జగతః సేతుః సత్యధర్మ పరాక్రమః ॥ (31)**

282) **అమృతాంశూద్భవః –** సముద్ర మథనంలో పుట్టిన చంద్రునివంటి చల్లనివాడు

283) **భానుః –** స్వయంగా ప్రకాశించేవాడు, ఆ పరమాత్మననుసరించే సమస్తమూ ప్రకాశిస్తున్నది

284) **శశబిందుః –** శశమంటే కుందేలు, బిందువంటే మచ్చ. కుందేలు సాదృశ్యమున్న మచ్చగలవాడు

285) **సురేశ్వరః –** దేవతలకు ఈశ్వరుడు

286) **ఔషధమ్ః –** సంసార రోగానికి ఔషధం పరమాత్మే

287) **జగతఃసేతుః –** జగత్తుకే సేతువు అంటే వంతెన, సంసారాన్ని దాటడానికి అడ్డుకట్ట అన్నమాట

288) **సత్యధర్మ పరాక్రమః –** వ్యర్థము కాని ధర్మములును (జ్ఞానాది గుణాలును) సత్య పరాక్రమమును కలవాడు *(సశేషం)*

**హిందూ ధర్మం, హిందూ సంస్కృతి, హిందూ సనాతన సంప్రదాయములు మానవాళి అందరికి, సుఫలదాయకం శ్రేయోదాయకం. 1) ఆర్థికంగా పొదుపు, హార్థికంగా సులభం. 2) సామాన్యత్వంతో, విశాల వివేకంతో వున్న తత్వంతో కూడినది. 3) ఆరోగ్యం. 4) మానసిక శాంతి. 5) సైంటిఫికల్‌గా, శరీరం యింద్రియాలు, మనస్సు మీద శ్రేయోదాయకం. 6) ఆదర్శవంతం. 7) దైవీ సంపత్తిచేకూర్చి పరమార్థంకు దగ్గర చేయును.**

ఎక్కువ తక్కువలు, కులమత భేదాలు ఉండటం మానవజాతికి అవమానకరం

# గురుదేవులు స్వామి శివానందుల దృష్టిలో దివ్యజీవనం

- డా॥ క్రొవ్విడి సుబ్బారావు

శ్రీకృష్ణ పరమాత్మ భగవద్గీత (16-1,2,3)లో ఇరవైఆరు దైవీగుణాలు, దైవీ సంపత్తి గలవారికి కలుగుతాయి అని బోధించారు. పై శ్లోకాలలో వివరించిన ఇరవై ఆరు గుణాలు చాలా ముఖ్యమైనవి. అయితే, గురుదేవులు స్వామిశివానంద వీటిలోని నాలుగు అత్యుత్తమమైన వాటిని ఎన్నుకున్నారు.

అభయం - భయం లేకపోవడం

అహింస - మనసా, వాచా, కర్మణా ఏ జీవిని హింసించకపోవడం

అక్రోధం - కోపం లేకపోవడం

అద్రోహం - ద్వేషం లేకపోవడం, ద్రోహం తలంచకపోవడం

మనమంతా భయం, హాని కలిగించే గుణం, కోపం, ద్వేషం నుండి దూరంగా వుంటూ విశ్వాసం, సేవ, కరుణ, సర్వజీవుల పట్ల ప్రేమను అలవర్చుకోవాలి.

దివ్యజీవనం ధార్మిక ప్రవర్తనకు దారితీయాలి. అదే జ్ఞానంగా వికసిస్తుంది. ఈ పుష్పం అపరోక్ష జ్ఞానఫలంగా మారి దివ్యమైన అంతరానుభవంగా ఫలిస్తుంది. దివ్యజీవనం యొక్క నిజమైన పరీక్ష విశ్వప్రేమ. అందరికీ సేవచేయడానికి మనిషి తననుతాను సమర్పణ చేసుకోవాలి. ఇలాంటి సేవ శాశ్వత ఆధ్యాత్మిక దీపాన్ని వెలిగిస్తుంది. ఇదే దివ్యజీవనసారం.

దివ్యజీవనమంటే లౌకిక జీవితంలోని బాధ్యతల నుండి పరుగెత్తడం కాదు. జీవితాన్ని నిశ్చలంగా, సంపూర్ణంగా దర్శించడం, సంపదలను, భోగాలను ధర్మం కన్నా అల్పంగా చూడడం, ధర్మం, అర్థం, కామం అనే త్రివర్గలను పాటించడం వల్ల నిశ్చలత, సమతుల్యత, శాంతి కలుగుతుంది. తత్ఫలితంగా మన స్వభావం భగవంతుని వైపు మరలి భగవత్సాక్షాత్కారానికి దారితీస్తుంది.

జీవితంలో అత్యున్నతమైన, అంతిమలక్ష్యం దివ్యజీవనం. సమస్తజీవరాసులకు తండ్రిలాంటివాడు భగవంతుడు. సంపూర్ణత్వ సాధనకు, శాశ్వత పరమానందానికి శిక్షణాకేంద్రంగా మనకు జీవితాన్ని ప్రసాదిస్తాడు. మనం అహంకారం, స్వార్థం నుండి

మేధావులు మాట్లాడుతారు - మూర్ఖులు వాదిస్తారు

సర్వభూతహితం వైపు ఎదగాలి. అదే దివ్యజీవనానికి మార్గం. నైతికత, తత్త్వ విచారానికి దారితీయాలి. అదే దివ్యజీవనం.

"సర్వతోముఖజ్ఞానం పట్ల పశువులకు ఆసక్తి వుండదు. మనిషికి మాత్రమే ఈ పిపాస వుంటుంది. అతనికి మాత్రమే విశ్వప్రేమ వుంటుంది. అతడు మాత్రమే భగవంతుణ్ణి తెలుసుకోవాలని, ఆరాధించాలని కోరుకుంటాడు. అతడే శాశ్వతమైన, అనంతమైన పరమానందాన్ని వెతుక్కుంటాడు. మానవుడు మాత్రమే "దివ్యజీవనం" జీవించాలని ఆశపడతాడు.

హిందూ జీవనం ప్రకారం "దివ్యజీవనం" ఎంతో విస్తృతమైనది. విశ్వజనీన దృక్పథం కలది.

భగవద్గీతలో బోధించిన కర్మసిద్ధాంతమే జీవితం పట్ల హిందూ ధర్మ దృక్పథానికి కేంద్ర విషయం. కర్మసిద్ధాంతాన్ని సరైన విధానంలో అర్థంచేసుకుంటే అదో కఠినమైన లక్ష్యం కాదన్న విషయం స్పష్టమవుతుంది. ప్రతి మానవుడు తన స్వేచ్ఛను సంపూర్ణంగా వ్యక్తం చేయడానికి తగిన ఆస్కారం కలిగిస్తుంది. దివ్యజీవనాన్ని గడుపుతూ సత్కర్మ ఆచరణ, విశ్వప్రేమ, దైవభక్తి ద్వారా గత దుష్కర్మల బంధాలను తెంచివేయడానికి సహకరిస్తుంది. దైవభక్తి, ఆధ్యాత్మికతను పునరుద్ధరణ చేస్తుంది. దాని ద్వారా శారీరక, మానసిక, నైతిక, సామాజిక, ఆర్థిక, ధార్మిక పునరుద్ధరణ కూడా జరుగుతుంది. వాస్తవంగా చూస్తే, మన సమస్త జీవనం ఒక దివ్యసాధన కావాలి. తాత్త్విక చింతనల ఆచరణలే జీవితం. మానవీయ జీవితవిలువలు జ్ఞానవంతమైనప్పుడు జీవితంలోని ఆధ్యాత్మిక మూల్యాలు కూడా జ్ఞానంతో ప్రకాశిస్తాయి.

ప్రకృతినియమాల గురించి తెలుసుకోవడానికి మానవునికి అపరిమితమైన తపన వుంటుంది. అతని మానసిక క్షుధకు పరిమితులు లేవు. మానవుని బుద్ధి, అవరోక్షజ్ఞాన పుష్పంగా వికసించినప్పుడే అది సంపూర్ణత్వాన్ని సాధిస్తుంది. **"ప్రతివ్యక్తి అపరోక్షజ్ఞానాన్ని సాధించాలి. అపరోక్ష జ్ఞానం మహనీయతను కలిగిస్తుంది, శుద్ధమైన కారణాన్ని వ్యతిరేకించదు" అంటారు గురుదేవులు స్వామి శివానంద.**

మానవుని ప్రేమించే సామర్థ్యం ఎంత అనంతమో, అతని జ్ఞానప్రాప్తి సామర్థ్యం కూడా అంతే అనంతం. నైతిక, ధార్మిక విద్యాభ్యాసం మానసిక అభ్యాసంతో పాటు కలసిమెలసి జరగాలి, మానసిక అభ్యాసానికి సంపూర్ణతను కలిగించాలి. **"ధర్మంలేని జీవితం వృథా. నైతిక క్రమశిక్షణ, ఆధ్యాత్మిక సంస్కృతి ఆధారాలుగా లేని వ్యవస్థలో విద్యాభ్యాసం తన మూల్యాన్ని కోల్పోతుంది. ఆత్మ వేరు (మూలం), మనస్సు కాండం, ఆకులు శరీరం"** అంటారు గురుదేవులు

**మనిషి గొప్పదనం మెదడులో కాదు, హృదయంలో ఉంటుంది**

స్వామిశివానంద.

దివ్యజీవనంలో అత్యంత మధురమైన, ఉన్నతమైన విషయం, గురుదేవులు స్వామి శివానంద అత్యంత ప్రియమైన విషయం – “భక్తి సంగీతాల మధ్య ఆనందకరమైన, దివ్య సమ్మేళనం”. ఇలాంటి సంగీతం మానవుని కంఠం ద్వారా ప్రవహించే భక్తి. భక్తి ఒక మౌన సంగీతం. సంగీతం – సంగీతశాస్త్రం, సంగీత సంప్రదాయాల మీద ఆధారపడి వున్నా, ఇది రాగ, తాళాల విషయం మాత్రమే కాదు. ఇది స్వరాలపై ఆధారపడి వున్నా, అన్నింటినీ అధిగమిస్తుంది. అదొక దైవిక అన్యోన్యత. దానికి సృజనాత్మక ఆలోచనాశక్తి, సమర్పణాభావం చాలా అవసరం. అది అంతరానంద తరంగాలు ఉప్పొంగినప్పుడు కలిగే ప్రవాహం.

భగవత్సాక్షాత్కార సాధనకు ఎన్నో యోగాలున్నాయి. భక్తి యోగం, రాజయోగం, కర్మ యోగం – ఇంకా మరెన్నో యోగాలు. కాని అన్నిటికన్నా సులభమైన, నిశ్చయాత్మకమైన యోగా – సంకీర్తన యోగా. భగవంతుణ్ణి శ్లాఘిస్తూ, కీర్తనలు, భజనలు, గీతాలు గానం చేసినప్పుడు మనస్సు కరిగిపోయి పరమాత్మతో చేరిపోతుంది. వివిధ యోగాలు, భగవత్సాక్షాత్కారానికి గల వివిధ మార్గాల సమ్మేళనమే సంగీతం. ముందు ఇలాంటి శారీరక, మానసిక, నైతిక, రసాత్మక పునరుద్ధరణ కలిగితే అది సంపూర్ణ, సామాజిక పునరుద్ధరణకు దారితీస్తుంది. గురుదేవులు స్వామిశివానంద సామాజిక ద్వేషాలను, ప్రతీకారాలను, అంటరానితనాన్ని ఆక్షేపించేవారు. ఇవి సమాజానికి వ్యతిరేకమే కాకుండా ఆధ్యాత్మిక సాధనకు, పరమానందానికి అవరోధాలని భావించేవారు.

‘సత్యం’ దివ్యజీవన సారం. ‘సత్యదృష్టి’ దివ్యజీవనంలో అతిముఖ్యమైన విషయం. భగవంతుడే సత్యం, సత్యమే భగవంతుడు.

దివ్యత్వం అనేది ఆధ్యాత్మిక ఔన్నత్యం, పరిపూర్ణ సంపూర్ణత్వం, విశ్వజనీయమైన శాంతి, ప్రేమ, భగవతత్త్వానికి పితృభావన, మానవతత్త్వానికి భ్రాతృ భావన, క్లుప్తంగా చెప్పాలంటే– అనంతమైన సత్. చిత్, ఆనందం.

పదండి – స్వయంగా మన ఔన్నత్యానికి, మన చుట్టు వున్న సమస్త జీవరాసుల వికాసానికి దివ్యజీవనం గడుపుదాం.

మూలం – శ్రీ కె.యస్. రామస్వామి శాస్త్రిగారి “శివానందాస్ మిషన్ ఆఫ్ డివైన్ లైఫ్”

ఓం తత్ సత్

✶

**వ్యక్తిత్వాన్ని కోల్పోయిన వ్యక్తి సర్వస్వాన్ని కోల్పోయినట్లే**

# SELF INTRODUCTION

**- Swami Chidananda**

Radiant Immortal Beloved Brothers in the Spirit!

**The Scriptures say :**

**Mano-buddhi ahamkara chittani naham**
**Chidananda rupo Shivo'ham Shivo'ham**

I am not the mind, nor the intellect, nor the ego nor the mindstuff.

I am Consciounesss-Bliss Absoulte, I am Shiva, I am Shiva! This is Anubhuti, the Experience of the identity of the Jiva with Brahman.

You are not this body, not this mind, Immortal Self you are !

This is how for nearly forty years, Sadgurudev Sri Swami Sivanandaji Maharaj tried to introduce you to yourself ! See, people introduce themselves to others. But Guru Maharaj was not so much interested in introuducing himself to others. Rather he wanted everyone to be introduced to his own Self, to one's Self. Because there is no himself or herself, all is one's Self beyond all names and forms.

The art and science of spirituality is not trying to be something or to become something, but stopping to think that you are something else! It is correcting an error. It is putting your house in order, it is setting right something, which is already completely all right.

**Yachchakinchitjagat sarvam drishyate shruyate pi va**
**Antarbahischa tat-sarvam vyapya Narayana sthitah**

When you are in the gross state of ignorance, everything you see is actually false, it is a changeful appearance. It is really not there. All is perishable, temporary, evanescent, non-eternal. It is Asat, unreal. But if due to the grace of the Guru, the blessings of saints and the kindness of God, a glimmering of awareness had already come, then you will see in

**Do not lose hope in the hopless**

a different way, the way of Chapter XI of the Srimad Bhagavad Gita. You have the awareness that whatsoever you see, inside and outside, is the Lord-Lord Narayana. It is introducing you to the Prahlada vision.

**Purushamevedam sarvam**
**Yadbhutam yachcha bhavyam**

All that exists now and in the past and in future also is verily the Supreme Being. He is the innermost centre of your being. That Purusha is the innermost Reality of yourself ! That Purusha is in fact your true identity !

You are so madly preoccupied with knowing everything else. You want to know what another person is thinking, planning, scheming, what is inside his mind. You want to probe other people. You lose your whole life in this unnecessary process. 'What is the thinking about me?' And you are never thinking about yourself which is the most important thing.

Please recognize what Gurudev is trying to do for us all, for the whole world, so that modern mankind will be liberated from the shackles of the self-created ignorance, which is the prolific root-source of all complications that arise later on. Gurudev says : "Know thy Self, and be free!"

By this Self-introduction, you should try to know what is within you, by which you can know that in the inner chamber of your heart abides the highest Reality, which ever-shines, I pray to you all, beg you all, be constantly engaged in knowing your Self in the higher sense !

On the way, there are obstacles created by the mind and its ramifications. It does help to know a little of yourself psychologically, so that you will know what to clear out of the way. You do psychological introspection and self-analysis and that is self-knowledge in the lesser sense. It is not out of place, it has a very valid role to play in your spiritual

**Be firm when authority is required, ...**

u;nfoldment and Self-knowledge. It is worthwhile engaging in it.

Don't unnecessarily clutter your Antahkarana Chatushtaya (four-fold internal instrument-mind, intellect, ego and subconscious mind) by trying to think about other people's thoughts. Be more engaged in knowing yourself psychologically. The knowledge of your true identity is always there, waiting patiently, and it will come in due course. And all the Sadhanas have only one important implication : to remove the obstacles in the way of knowing and being your real Self, and living to express yourself in the higher and truer sense of yourself.

The love is that which goes out and embraces the whole universe, knowing the presence of God, who is the great beloved of the whole universe. That love is instantly transforming, purifying. It makes the animal nature of man become the divine nature. It is a transmuting alchemic force, because it is God. True love is nothing but God Himself manifest in the human heart. Only the conquest of the lower instinct by love can slay the animal in man. Hatred breeds  hatred. Love is a healing power radiating vital energy that uplifts the spirit, the body and beautifies life. Love is the law of life. Love can bring hope where reason leads to despair. Love thinks no evil. Love thinks no impurity. Love thinks no motivation. Love is not Moha (infatuation or deluded attachment). Love sees the bright side of all things. Love is the greatest healing power in the unverse. To love is to share and to serve.

If your love does not make you share and serve, then it is Mamata (mine-ness). It is Moha. It is a partial, particularized love directed towards a single thing or individual. To love is to share and to serve. In love, lies the salvation of all beings. Without love, no cause can permanently be successful. Love is the center of peace. Love anybody or anyone, but yourself, and you love in truth. Hating anybody is, in truth, hating your own self. The Rality is a common factor that connects all beings in

**... but gentle and sweet when administering authority**

a cosmic spiritual unity.

Therefore, cultivate cosmic love. Universal love identifies one with all others in this universe. The heart of cosmic love is that all beings in this universe and the whole world are encompassed. To permeate the world with friendliness, kindness, love, sympathy, compassion is the way to union with God, the ever-present Reality.

There is but one religion, the religion of love ! Love all. Serve all. Be humble. Be compassionate. Meditate on the Lord and realize Him. This is the essence of all religions. In all religions, there is a common aspiration towards truth in love.

This is the message of Swami Sivanandaji Maharaj, because He alone exists ! So let all glorify Gurudev !

Hari Om Tat Sat !

✶

**Spiritual opportunity is a rare privelege. Do not lose such opportuniteis. Take recourse to the company of sages and saints. One moment of company with the Holy builds a ship to cross this ocean of life.**

**God is the great purifier. A saint also is a great purifier. God incarnates as saints and sages when their need is felt most.**

**Study the lives of saints. You are inspired at one. Rememebr thier sayings. You are elevated immediately. Walk in their footsteps. You are freed from pain and sorrow. Seek the company of sages and evolve. Satsang with sages is unfailing in its results.**

- Swami Sivananda

**In all respects keep giving respect**

# ATMA JNANA

## (SPIRITUAL KNOWLEDGE OF THE SOUL)

**- Sivananda Muthuraman**

**ANEKA JANMA SAMPRAPTA KARMA BANDHA VIDHAAHINE**
**ATMA JNANA PRASADENA THASMAISRI GURAVE NAMA:**

(Man accumulates the karma bandham (fruits of good and bad deeds) from his numerous births taken earlier which can only be destroyed by a GyAani or a Sadguru who attained Jeevan Mukthi, in bestowing the power of self knowledge to him, which will burn away the evil acts done - like a blazing fire turns firewood to ashes).

Now in this brief article I would like to make the readers to understand that irrespective of the status of a man's position in this materialistic world, one has to realize that to do any act we need self efforts (krushi) initially whether it is in Adyatmic studies, or in Academic studies, practice, social service, jobs and so on. After getting the desired status one should not be proud of it because it becomes a root cause for destruction of a man's character. But one should also understand that self effort alone will not help in attaining the Atma Jnana (the spiritual knowledge or wisdom) recognized through inward experience. Sri Krishna Paramatma says in The Bhagavad Gita that "everyone must keep his goal to realize by himself through Atma Vichara as to "WHO AM I". This is nothing but to know the ATMA JNANA. "NA HI JNANENA SADHRUSHAM PAVITHRAMIHA VIDYATHE TATSWAYAM YOGASAMSIDDHAH KALENATMANI VINDHATI". (B.G. Ch. IV Vs 38) The moment one who's perfection on Atma Vichara reaches its culmination ATMA JNANA, he attains the ultimate goal of God-realization. Kenopanishad says that if we do not make efforts in this direction, our human birth is waste and a huge loss to us.

**One way to guard agianst the feelings of hate is to give regard**

**"Manushyanam Sahasreshu kaschit yathathi sidhaye**
**Yathathamapi siddhanam kaschinmaam vethi tatvatha:**
**(B.G. Ch.VII Vs.3)**

One in many thousands among men, such desire will arise to attain ATMA JNANA. Once they experience the ATMA JNANA they become a JNANI. They can see anything happening in this materialistic world with their divya drishti (inner vision). We have got the power only to hear the external sound but not the inner sound. But to hear the inner sound we have to prepare ourselves for an inner travel through the attainment of Atma Jnana only. We should always remember that "Without His Blessings, not even an iota of things will move". Sage Angiras states that there are three types of ATMAN – (1) AJAYAT ATMAN (external Atman – body born and perishes), (2) ANTAR ATMAN (Internal Atman– individual SOUL - Jeevatma), and (3) Paramatma (Highest Atma i.e. Brahman). Further, Aatmopanishad defines Inner Self which constitutes the MIND and CHIT (Consciousness). As per Veda; AUM (OM) is Paramatman to be meditated upon.

To make it very clear about the ATMA JNANA I would like to narrate certain incidences that happened in the various Yugas which we can see through the study of Upanishads. First in the Chandogya Upanishad we find how Divine Sage Narada got this Atma Jnana. Despite various Arts he learnt, he was not satisfied with the same and found something is lacking in the knowledge he gained. Hence he wished to seek the advice of Sage Sanatkumara (one of the four mind-born Sons of Lord Brahma, the Creator), who is the authoritarian in Vedas practiced from his childhood. He approached Sage Sanatkumara and told him that "something is lacking in the knowledge gained by me and wants to know the cause for it". Sage Sanatkumara asked Narada Maharshi as to what

**Sometimes the greatest contribution you can make is to give regard**

are all the Arts he learnt and practiced, for which he replied that I know Veda (Rig, Yajur, Sama & Atharvana), Itihasa Purana, Dharma Sastras, Mantras, Mathematics, Jyotisha, Time measures, Vyakarna, Kavyas, Alankaras, earth secrecy, life secrecy, sky secrecy, Natya Kala, Sangeetha and so on which are part of the 64 Arts.

After hearing, Sage Sanatkumara told Narada Maharshi that whatever arts you have learnt so far are of ordinary vidyas; but beyond this there is one more art which is ATMA JNANA called BRAHMA VIDYA. Do you know that? He questioned. Narada Maharshi replied, I do not know; but heard that one who practices will attain MOKSHA and escape from the clutches of birth and death state. Now I am interested to learn from you this Art also.

Sage Sanatkumara started teaching him the ATMA JNANA. In the Vedas and in Upanishads, vidya is explained in two parts which are APARA JNANA and PARA JNANA as told by Jnanis. The arts that you have learnt are of APARA JNANA , steps to reach the Atma Jnana. Now what I am going to teach you is that PARA JNANA, which is termed as ATMA JNANA. Mundokaupanishad says that "through which knowledge we see the God (one who is eternal and indescribable) that knowledge is called ATMA JNANA". Sastras also confirm this. Other than this, the knowledge gained is called vigyana (science).

There are specific ways to attain this ATMA JNANA. First to know "Who am I"?. Knowledge gained through APARA JNANA will not be of any help to know the real nature of man. But PARA JNANA is not like that. This will be a guiding factor leads to the attainment of ATMA JNANA. Sastras also opines with the same. ( Here I would like to mention that realized souls like Bhagavan Sri Ramana Maharshi advised one of his

**Your speciality influences others, so use it the best way you can**

disciples who came to him asking for sanyasa diksha; said to him "first to go into deep meditation and enquire "Who am I"?. Sri Swami Sivananda, Founder-President of Divine Life Society, Sri Sivananda Ashram, Rishikesh, Himalays also said the same thing to the devotees to "first remove the ignorance in you by meditating on Supreme Being; enquire "Who am I".

Katopanishad says that by simply studying or chanting Vedas or by listening to lecture of erudite Scholars, or by undertaking pilgrimages, Theertha Yathras etc., one cannot attain ATMA JNANA. These are all only the footsteps in the pathway. Man only is empowered with the power of mind to seek ATMA JNANA and none else. One must attain this in his tender age or in his middle age itself, for which a Sadguru (a self-realized teacher) is needed and cannot be attained by self effort alone. One may leave off his life partner, children, house, fame, food sacrifice, sleeplessness and other

**HARIHI OM TATSAT** ✶

**Divine life is God-lif on this earth. Divine life is life in tune with the Infinite. Divine life has no creed of its own. It represents the essence of all creeds. Divine life aims at Harmony, peace and unity.**

**There si nothing more nourishing than happiness**

# శ్రీ శివానందాశ్రమం సేవా కార్యక్రమాలు

సేవ (SERVE) ప్రేమ (LOVE) సమర్పించు (GIVE) పవిత్రత (PURIFY) ధ్యానం (MEDITATE) సాక్షాత్కారం (REALISE).

మంచిగా ఉండు (BE GOOD) మంచినే చేయ్ **(DO GOOD)** ..... తదితర ధ్యేయ సూక్తులతో శ్రీశ్రీశ్రీ స్వామి శివానంద సరస్వతీ మహారాజ్‌గారి మార్గాన్ని అనుసరిస్తూ సికింద్రాబాదులోని పద్మారావునగర్లో ఉన్న స్వామి శివానందాశ్రమం నడుస్తున్నది. ప్రతిరోజూ భజన–సత్సంగంతోపాటు, వివిధ పండుగల సందర్భంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. ఆశ్రమంలోనే అంతర్భాగంగా ఉన్న యోగబాలాజీ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో, శ్రీశ్రీశ్రీ లలితాంబికా దేవాలయంలో నిత్యనైమిత్తిక పూజాదికార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఆ క్రింది సేవాకార్యక్రమాలు జరుగుతున్నాయి.

1) **భగవద్గీత తరగతులు :** శ్రీ స్వామి తత్త్వవిదానం సరస్వతి గారిచే సా॥ 6.00 గం॥ల నుండి 7.30 వరకు ప్రతి శని మరియు ఆదివారాలలో జగుగును.

2) **యోగా తరగతులు :** ఉ॥ 5.30 నుండి 6.30 మరియు సా॥ 5.30 నుండి 6.30 వరకు యోగా తరగతులు

ప్రజలే వేళ్ళు, ప్రభుత్వమే ఫలం. వేళ్ళు బాగా ఉంటేనే పండు తియ్యగా ఉంటుంది

2) యోగా తరగతులు : ఉ॥ 5.30 నుండి 6.30 మరియు సా॥ 5.30 నుండి 6.30 వరకు యోగా తరగతులు

3) నారాయణ సేవ (అన్నదానము) : ప్రతి రోజు ఉ॥ 10.30 గం॥లకు

4) ధ్యాన సాధన మరియు భజన : సా॥ 6.00 గం॥ల నుండి భజన మరియు హారతి

5) భక్తి గీతాల శిక్షణ : ప్రతి మంగళవారం 4.30 నుండి 6.00 వరకు డా॥ రాజేశ్వరి సుబ్రహ్మణ్యం గారిచే

6) దివ్యాంగులకు పరికరాల సమర్పణ : అవకాశాన్ని బట్టి

7) ఉచిత హెూమియో వైద్యం/అప్పుడప్పుడు వైద్య శిబిరాలు

8) శివానంద భారతి (మాసపత్రిక) నిర్వహణ

9) స్వామిశివానంద సరస్వతీ మహారాజ్ గారి : 300 పుస్తకాలలో కొన్ని తెలుగు ప్రచురణలను పాఠకులకు వితరణ. పెద్ద పుస్తకాల ద్వారా ధర్మ ప్రచారం.

రండి ! ఆశ్రమ కార్యక్రమాలలో పాల్గొనండి ! సేవాధర్మం ద్వారా నరుని సేవ నారాయణ సేవ అనే సూక్తిని నిజం చేయండి !

విరాళాలకు, వివరాలకు సంప్రదించండి

**A.P. Divine Life Society**
**Padmaraonagar, Secunderabad**
**I.O.B. Bank, Secunderabad - 500025**
**A/c. No. 17310100005879**

## అందరికీ ఇదే మా ఆహ్వానం

ఆశ్రమ కార్యవర్గం, పద్మారావునగర్, సికింద్రాబాదు - 500025,
ఫోన్ - 040-27503274

ప్రజావాణి - దివ్యవాణి

# శ్రీ శివానందాశ్రమం ఆశ్రమ వార్తలు

## ✶ బతుకమ్మ పండుగ

బతుకమ్మ పండుగ తొమ్మిది రోజుల్లో చివరి రోజు ఆశ్వీజ శుద్ధ అష్టమినాడు ఆశ్రమంలో ఉత్సవం జరిగింది సద్దుల బతుకమ్మ ఉత్సవంతో మహిళలు పాల్గొన్నారు.

## ✶ లలితాంబికా ఉత్సవాలు

తొమ్మిది రోజులు ఆశ్రమంలో శ్రీలలితా దేవిపూజలు జరిగాయి. మహిళలెందరో పాల్గొన్నారు.

## ✶ సాధ్వి శ్రీ చంద్రానంద మాతాజీ ప్రచవనం

చివరి రోజున విచ్చేసిన సాధ్వి చంద్రానంద మాతాజీతో పాటు అందరు అమ్మవారి లలితా సహస్రనామ పారాయణం చేశారు. తరువాత ప్రవచనం చేశారు.

## ✶ నవరాత్రులలో స్వామి ప్రసంగాలు

శ్రీవిద్యా ప్రకాశానంద స్వామి నవరాత్రులలో శ్రీ శివానంద ఆశ్రమంలో సాయంకాలం 6 నుండి 7 గంటల మధ్యలో ధార్మికోపన్యాసాలు చేశారు.

## ✶ శ్రవణా నక్షత్ర సందర్భంగా శ్రీ యోగ బాలాజీ శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణం

ప్రతి నెలా జరిగే విధంగానే జూలై మాసంలో శ్రీ శ్రవణా నక్షత్ర సందర్భంగా, శ్రీ శివానందాశ్రమంలోని శ్రీ యోగ బాలాజీ ఆలయంలో కల్యాణోత్సవం జరుగుతుంది. భక్తులందరు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించగలరని ఆశ్రమం ఆహ్వానిస్తున్నది.

## ✶ ప్రతి మంగళవారం భక్తి గీతాల శిక్షణ

శ్రీ శివానందాశ్రమంలో ప్రతి మంగళవారం సాయం 5 గం. నుండి 6.30 వరకు డా॥ రాజేశ్వరి సుబ్రహ్మణ్యం గారి ఆధ్వర్యంలో భక్తి గీతాల గాన శిక్షణ కార్యక్రమముంటుంది. ఆసక్తిగల వారిని ఆహ్వానిస్తున్నాం.

## ✶ గీతాపారాయణం

నెలలో ప్రతి నాల్గవ శనివారం సాయంకాలం సామూహిక భగవద్గీత పారాయణం జరుగుతుంది (ఈ నెల 28వ తేది నాడు పారాయణం ఉంటుంది).

**మనిషి పుట్టుకతోనే, పుట్టుకలోనే ప్రజాస్వామ్యవాది**

ఈ మాస విశేష భారతి

శ్రీ వికారి సం॥ర కార్తిక శుద్ధ పంచమి
నుండి మార్గశిర శుక్ల చవితి వరకు

# నవంబర్ - 2019

| | |
|---|---|
| 01-11-2019 | కార్తిక శుక్ల పంచమి, సావిత్రి కల్యాది |
| 02-11-2019 | స్కంధషష్ఠి, సుబ్రహ్మణ్యషష్ఠి |
| 05-11-2019 | కార్తిక శుక్ల నవమి, వాహిని నది పుష్కర ప్రారంభం |
| 11-11-2019 | కార్తిక శుక్ల చతుర్దశి, గురు తేజ్‌బహాదుర్ బలిదానం |
| 12-11-2019 | కార్తిక పౌర్ణమి, గురునానక్ జయంతి |
| 14-11-2019 | నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం |
| 15-11-2019 | సంకష్ట చతుర్థి |
| 16-11-2019 | వృశ్చిక సంక్రాంతి |
| 19-11-2019 | ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి అనూరాధకార్తె (రా. 7.03) |
| 23-11-2019 | కార్తిక బ॥ ద్వాదశి, గోవత్స ద్వాదశి |
| 24-11-2019 | యమదీపం |
| 25-11-2019 | మాసశివరాత్రి |
| 26-11-2019 | కార్తిక అమావాస్య |
| 30-11-2019 | మార్గశిర శు॥ చవితి జగదీశ్ చంద్రబోస్ జయంతి |


**స్వతహాగా మంచివాళ్లు గొప్పవాళ్లు. కొందరు మంచివాళ్ళు అనిపించుకోవటం కోసం ఇతరులను చెడ్డవారుగా నిరూపించే ప్రయత్నం చేస్తారు.**

**Printed and Published by G. SUDHIR KUMAR on behalf of A.P. DIVINE LIFE SOCIETY, Printed at Natural Gray Offset Press, # 10-2-11/1, Opp. IDBI Quarters, I.T. Towers Road, AC Guards, Hyderabad - 500004, Published at A.P. DIVINE LIFE SOCIETY SIVANANDA ASHRAM 6-1-110, Padmaraonagar,** Secunderabad - 500 025 **Editor Acharya Kasireddy Venkat Reddy.**
Tel : 040-27503274

**జీవితం - ముగింపులేని ప్రయోగశాల**

వేమన వేదాంతం

# లోకం చూచేముందు లోపల చూచుకో!



కొండరాళ్లఁదెచ్చి కోరికఁగట్టిన
గుళ్లలోనఁదిరిగి కుళ్ల నేల ?
పాయరాని శివుడు ప్రాణమై యుండంగ
విశ్వదాభిరామ వినురవేమ ! (వే. ప : 96)

**అర్థం :** పాయరాని = నిన్ను విడువకుండా ఉండిన ; శివుడు = పరమేశ్వరుడు ; ప్రాణమై = జీవమై ; ఉండగా = నీలోనే ఉండగా ; కొండ రాళ్లన్ = గుట్టల్లో కొండల్లో ఉన్న రాళ్ళను ; తెచ్చి = తీసుకొచ్చి ; కోరికన్ = కాంక్షతో – ఇష్టంతో ; కట్టిన = నిర్మాణం చేసినటువంటి ; గుళ్లలోన = దేవాలయాలలోన ; తిరిగి = తిరిగి – పర్యటించి ; కుళ్లన్ + ఏల = బాధపడుటెందులకు ;

**భావం :** నిన్ను ఏనాటికీ విడువకుండా భగవంతుడు నీలోనే ప్రాణరూపంలో ఉన్నాడు ; మరి నీతోనే దేవుడుండగా కొండల నుండి తెచ్చిన రాళ్లతో కట్టిన ఆలయాలలో దేవుని కొరకు వెదకుతూ తిరిగి బాధపడేదెందుకు ? బాధపడాల్సిన అవసరంలేదని భావం.

**వ్యాఖ్య :** నేనెవరిని ? (హూ అయామ్ ఐ) అని ఒక ప్రశ్న వేసుకొని శ్రీరమణులు **'చిదానందరూపమ్ శివోऽహమ్ శివోऽహమ్'** అని ఆదిశంకరులన్నట్లుగా, భౌతిక శరీరం నేను కాదని, ఆత్మనే నేనని తేల్చి చెప్పారు. శివుణ్ణి అన్న ఆదిశంకరులనూ, ఆత్మనూ అన్న రమన మహర్షిని భారతీయతత్త్వవేత్తలందరూ మహాదార్శనికులుగా దైవాంశ సంభూతులుగా పరిగణించారు.

సరిగ్గా ఆ రెండు అంశాలను మన తెలుగు యోగి వేమన్న ఈ పద్యంలో చెప్పారు. శివుడంటే సర్వత్ర వ్యాపించి ఉన్న పరమాత్మ అని అర్థం. (కంకర్ కంకర్ మే శంకర్ హై అనే నినాదాలు చేస్తూ బాలబాలికలు ఆడుకోవడం సహజంగా జరుగుతుంది) ప్రాణమంటే శరీరంలోని చైతన్యమే స్థూల దృష్టిలో అదే ఆత్మ.

నిజానికి ప్రాణం, జీవుడనే ఉపాధిలో (శరీరంలో) ఉండేది. అది శరీరాన్ని వీడకుండా ఉంటుంది. జీవుని కర్మ పరిపాకం తీరేంతవరకు ఉంటుంది. ఆ ప్రాణమే దేహాన్ని నడిపిస్తుంది. నడిచే ఈ దేహంతో గుళ్లల్లో దేవుడున్నాడని వెతుకుతారు. కాని అక్కడ దేవుడు కనిపించడు. కనిపించడంలేదని దుఃఖించవద్దు. ఎందుకంటే ఆయన నీలోనే ఉన్నాడు. అందుకే లోకంలో వెతకడానికి ముందు నీలోపల వెతుక్కో బిడ్డా అంటున్నారు తత్త్వం తెలిసిన యోగి వేమన.

– *ఆచార్య కసిరెడ్డి*

Date of Publication : 23.10.2019 - Posted pm 26, 27th

LICENCE NO. H/SD/ 517 /18-20 DT. 12.03.2018

RNI No. TELBIL/2002/08571

SIVANANDA BHARATHI (MONTHLY)

## మంచి శ్లోకం

**దొంగలున్నారు జాగ్రత్త**

**శ్లో॥ కామః క్రోధశ్చ లోభశ్చ – దేహే తిష్ఠంతి తస్కరా ।**
**జ్ఞాన రత్నోపహారాయ – తస్మాత్ జాగ్రత జాగ్రత ॥ (ఆదిశంకరులు)**

**భావం** : కామం, క్రోధం, లోభం అనే దొంగలు దేహంలో స్థిరపడి ఉన్నారు. ఆ దొంగలు జ్ఞానమనే రత్నాల్ని అపహరిస్తారు సుమా ! అందుకే జాగ్రత్తగా ఉండండి.

## మంచి పద్యం

**మా గోవులపై ఒట్టు**

**క॥ ఓ యమ్మ నీ కుమారుడు**
**మా యిండ్లను పాలు పెరుగు మననీడమ్మా !**
**పోయెదమెక్కడి కైనను**
**మా యన్నల సురభులాన మంజులవాణీ !**

**భావం** : ఓ యశోదమ్మా ! నీ కొడుకు కన్నయ్య మా ఇండ్లల్లోని పాలూ పెరుగును ఉండనీయడం లేదు. మేమెట్లా బ్రతకాలి ? మధురంగా మాటాడే ఓ తల్లీ ! మేము మా అన్నలు మాకిచ్చిన దేవతా గోవుల మీద ఒట్టు తింటున్నాం ! మేమెక్కడికైనా వెళ్లిపోయి బతుకుతాం !

**Book - Post (Printed Matter)**

*To* ______________________

______________________

______________________

______________________

*Printed and Published by*
*G. SUDHIR KUMAR on behalf of A.P. DIVINE LIFE SOCIETY,*
*Printed at Natural Gray Offset Press, # 10-2-11/1, Opp. IDBI Quarters,*
*I.T. Towers Road, AC Guards, Hyderabad - 500004,*
*Published at : A.P. DIVINE LIFE SOCIETY SIVANANDA ASHRAM*
*6-1-110, Padmaraonagar,* Secunderabad - 500 025.
Email : apdlssec@gmail.com, website : http://apdls.yolasite.com
*Editor : Acharya Kasireddy Venkat Reddy.*
Tel : 040-27503274